



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 211, పేజీలు - 09

బుధవారం, నవంబర్ 1, 2023 వెల: 5 రూ/.


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## ఈసారి సెటిలర్స్ ఎటువైపు.?

### - 40 నియోజకవర్గాల్లో ప్రభావం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. మరో మూడు రోజుల్లో నోటిఫికేషన్ కూడా రానుంది. దీంతో నామినేషన్లు ఊపందుకోనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టిపెట్టాయి. అధికార బీఆర్ఎస్ హ్యాట్రిక్ లక్ష్యంగా వ్యూహాలు అమలు చేస్తుంటే, కాంగ్రెస్ మాత్రం అధికారం ఖాయమనే ధీమాతో ఉంది. బీజేపీ ఎవరికీ మెజారిటీ రాదని, అధికారం మాత్రం తమదే అని చెబుతోంది. ఇదిలా ఉంటే తెలంగాణలో 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో తెలంగాణలో నివసిస్తున్న ఏపీకి చెందిన సెటిటర్లలో 60 శాతం బీఆర్ఎస్‌కు అండగా నిలిచారు. దీంతో ఈ ఏడాది నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 'సెటిలర్లు ఎటువైపు?' అనే చర్చ మళ్లీ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్ తదితర జిల్లాల్లో దాదాపు 40 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆంధ్రా సెటిలర్ ఓటర్లు నిర్ణయాత్మకంగా ఉన్నారు.

**ప్రతీ ఎన్నికల్లో ప్రభావం**

తెలంగాణ ఉద్యమంలో మొదలైన సెంటిమెంట్, సెటిలర్ల ప్రభావం గడిచిన రెండు ఎన్నికల్లోనూ స్పష్టంగా ఉంది. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌తో ఓట్లు అడుగుతుంటే సెటిలర్లు తాము బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటేస్తే ఏమౌతుందో అన్న భయంతో ఓట్లు వేశారు. ఈసారి సెటిలర్ల నిర్ణయం చాలా కీలకంగా మారబోతోంది. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన, ప్రస్తుతం ఏపీ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కావడమే ఇందుకు కారణం. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎన్నడూ లేనివిధంగా ఐటీ ప్రొఫెషనల్స్‌తోపాటు సెటిలర్లు రోడ్డు మీదకు వచ్చి పెద్ద ఎత్తున తమ నిరసన తెలిపారు. దీనిని గ్రహించిన అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల వేళ వారితో వైరం కన్నా మద్దతు కూడగట్టుకోవడమే మంచిదని భావించారు. ఐటీ శాఖ మంత్రి ఒకసారి ఐటీ ప్రొఫెషనల్స్ ఆందోళనను తప్పు పట్టారు. ఏపీలో బాబు అరెస్ట్ అయితే తెలంగాణలో ఆందోళనలు చేయడం ఏంటని తప్పు పట్టారు. కానీ, తర్వాత వెనక్కి తగ్గారు.

**గ్రేటర్‌లో ఆరు నియోజకవర్గాల్లో**

ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో సెటిలర్లు గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ఉన్నారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. చంద్రబాబు అరెస్ట్, కేటీఆర్ వ్యాఖ్యలతో సెటిలర్ల ఆలోచన మారిందని టీడీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆలోచిస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఈమేరకు సెటిలర్లు ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఆరు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా సెటిలర్లతో సమావేశాలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

**కాంగ్రెస్, బీజేపీవైపు మొగ్గు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి సెటిలర్ల ఓట్లు బీజేపీ, కాంగ్రెస్‌లకు చీలే అవకాశం ఉందని

6లో ▶

## ఫోన్ ట్యాపింగ్‌కు కేంద్రం ప్రయత్నాలు

### - విపక్ష ఎంపీల తీవ్ర ఆరోపణలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో మరో సారి ఫోన్ ట్యాపింగ్ కలకలం రేగింది. ప్రతిపక్ష నేతలకు చెందిన ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. యాపిల్ ఫోన్ కంపెనీల నుంచి తమకు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు పలువురు ఎంపీలు పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీ నేతలు ఆ ఆరోపణలు చేశారు. తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా, కాంగ్రెస్ నేత ప్రియాంకా చతుర్వేది, శశి థరూర్, పవన్ ఖేరా, ఆప్ ఎంపీ రాఘవ చద్దా, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమ ఫోన్లు హ్యాక్ అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో లింకున్న సైబర్ నేరగాళ్లు తమ ఫోన్లను హ్యాక్ చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తమకు మెసేజ్‌లు వస్తున్నట్లు ఆ ఎంపీలు ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, శివసేన (యూబీటీ) నాయకురాలు ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, శశి థరూర్‌లతో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు తమ ఫోన్‌లు, మెయిల్‌లకు యాపిల్ నుంచి హెచ్చరిక సందేశాలు వచ్చాయని

6లో ▶

## ఇద్దరిలో కేసీఆర్‌ను ఓడించేదెవరు.?

- కేసీఆర్‌పై గజ్వేల్ లో ఈటెల, కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీ.
- గజ్వేల్ లో కేసీఆర్ పై పెరుగుతున్న వ్యతిరేకం గళం
- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించేందుకు ఉవ్విళ్లూరుతున్న ఈటెల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈసారి తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రెండు చోట్ల బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే. తాను ఎప్పుడు పోటీ చేసే గజ్వేల్ తో పాటు ఈసారి కామారెడ్డి నుంచి కూడా కేసీఆర్ పోటీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో రెండు చోట్ల కేసీఆర్ ను ఓడించేందుకు ప్రత్యర్థి పార్టీలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఇటు బీజేపి అటు కాంగ్రెస్ రెండు పార్టీల నేతలు కూడా కేసీఆర్ కు పోటీగా బలమైన నేతలను బరిలో నిలిపేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. బీజేపీ తరుపున కేసిఆర్ కు పోటీగా గజ్వేల్ నుంచి ఈటెల రాజేందర్ పోటీ చేయనున్నారు. గత కొన్నాళు ్లగా కేసిఆర్ ను ఢీ కొట్టేందుకు ఈటెల ఉవ్విళ్లూరుతు వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ ను ఒడిస్తానని శపధం చేస్తున్నారు. అందుకే బీజేపీ అధిష్టానం గజ్వేల్ నుంచి ఈటెలను బరిలో దించింది. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే కామారెడ్డిలో కేసిఆర్ కు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డిని బరిలో దించే ఆలోచనలో ఉంది. రేవంత్ రెడ్డి కోడంగల్ నుంచి పోటీ చేయనున్నారు. అయితే కోడంగల్ తో పాటు

6లో ▶

## 52 రోజుల తర్వాత బయటకు

### - రాజమండ్రి జైలు నుంచి చంద్రబాబు విడుదల

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- 4 వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చిన హైకోర్టు - షరతులపై లంచ్ మోషన్ పిటిషన్ వేసిన సీఐడీ



**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం 4 గంటలకు జైలు నుంచి విడుదలయ్యారు. ఆరోగ్యం దృష్ట్యా ఆయనకు హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు

6లో ▶

**ఇంతటి అభిమానమా..**

### నా జీవితం ధన్యమైంది



52 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు తన మనుమడు దేవాన్ష్‌ను ఎమోషనల్‌గా గుండెలకు హత్తుకుని ముద్దాడారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన అభిమానులను, కార్యకర్తలను ఉద్దేశించిన మాట్లాడారు.

6లో ▶

## కేసీఆర్ ఆరోపణలకు కౌంటర్

- కొల్లాపూర్ సభలో రాహుల్ గాంధీ
- మనది కుటుంబ బంధం అన్న రాహుల్
- కౌలు రైతులకూ రైతు భరోసా



**కొల్లాపూర్ (ప్రశ్న న్యూస్)**ప్రజల తెలంగాణ దొరల తెలంగాణకు మధ్య అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించిన పాలమూరు ప్రజా భేరీ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. ప్రజల తెలంగాణ.. దొరల తెలంగాణకు మధ్య అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. కొల్లాపూర్‌లో

6లో ▶

## కాంగ్రెస్‌లో డజను మంది ముఖ్యమంత్రులు

### - కాంగ్రెసోళ్ళతో తెలంగాణ ఆగం

- కాంగ్రెస్ పార్టీలో వాడవాడకు ముఖ్యమంత్రులే ఉంటారు
- కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు కానీ ముఖ్యమంత్రులని మాట్లాడుతారని వ్యాఖ్య
- అభ్యర్థులతో పాటు పార్టీల నైజం తెలుసుకోవాలన్న కేసీఆర్
- పంజాబ్ తర్వాత వ్యవసాయంలో మనం రెండో స్థానంలో ఉన్నామన్న కేసీఆర్

6లో ▶



## ఆ మాత్రానికే నిజం గెలిచినట్టా?

### - చంద్రబాబుకు బెయిల్‌పై సజ్జల వ్యాఖ్యలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో రాజమండ్రి జైలు నుంచి విడుదలయ్యారు. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. బయట చెప్పుకోవడానికి కూడా సంకోచించే చర్మ వ్యాధిని ప్రాణాంతకంగా చూపుతూ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు మంజూరు చేసింది మధ్యంతర బెయిల్ మాత్రమేనని, అది కూడా కంటికి శస్త్రచికిత్స చేయించకోవడానికి మాత్రమే ఇచ్చారని వెల్లడించారు. కానీ

6లో ▶

## రూటు మార్చనున్న పతంగి పార్టీ

### - 25 స్థానాల్లో పోటి.?

- 25 స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయనుందా
- పాతబస్తీతో పాటు బలం ఉన్న నియోజకవర్గాల్లో సత్తా చాటాలనుకుంటోందా
- సిట్టింగ్ లపై వస్తున్న ఆరోపణలే మార్పుకు కారణమా
- టికెట్ వస్తుందో రాదో అనే టెంక్షన్ సిట్టింగ్ లు

6లో ▶

## నామినేషన్లు ప్రారంభమయ్యాకే మూడో జాబితా

### - బీజేపీకి అభ్యర్థులే సమస్యగా మారారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీ ఇప్పటి వరకూ రెండు జాబితాలు ప్రకటించింది. 119 స్థానాలకు గాను 53 మంది అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇంకా 66 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించాలి. కానీ కసరత్తు ఏ మేరకు జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. ఓ వైపు జనసేనతో పొత్తు వల్ల కొత్త తలనొప్పులు వచ్చిపడ్డాయి. కూకట్ పల్లి, శేరిలింగంపల్లి సెగ్మెంట్లను ఇవ్వాలని జనసేన కోరుతోంది. ఈ సెగ్మెంట్లను వదులుకోవద్దని బీజేపీ నేతలు పట్టుబట్టుతున్నారు. స్థానిక

6లో ▶

# విశాఖలో టీడీపీ సంబరాలు

**విశాఖపట్నం** చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి విజయనగరంలో ట్రైన్ ప్రమాదంలో జరిగిన క్షేత్రగాత్రులను పరామర్శిస్తున్న సమయంలో బెయిల్ వచ్చిందన్న వార్తను తెలుసుకున్న ఆమే పరామర్శించే కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని హుటాహుటిన రాజమండ్రి జైలుకు పయణమయారు. ఈ సమయంలో అనకాపల్లి నూకాలమ్మ ఆర్చి వద్దకు చేరుకున్న ఆమేకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికారు.చంద్రబాబు విడుదలపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.మరోవైపు ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

# కాంగ్రెస్ ది వసూళ్ల పార్టీ

- 24 గం. కరెంట్ ఇచ్చేది కేసీఆర్ కావాలా...5 గంటలిచ్చే కాంగ్రెస్ కావాలా
- మనది ప్రజల సంక్షేమ ప్రభుత్వం
- పని చేసిన ప్రభుత్వాన్నే మరోసారి ఎన్నుకోవాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- చల్గల్ నుండి ఎమ్మెల్యే సమక్షం లో 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**జగిత్యాల** కాంగ్రెస్ పార్టీ ది ప్రజల నుండి పైసలు వసులు చేసిన పార్టీ అని, మనది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, కడుపులో ఉన్న బిడ్డ నుండి మొదలు కొని కాటికి పోయే వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం చల్గల్ గ్రామంలోని పలు కుల సంఘాలకు చెందిన పెద్దలు, మహిళలు, యువకులు 200 మంది యువకులు, అలాగే జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన యూత్ నాయకులు 30 మంది, అలాగే పట్టణంలోని టి ఆర్ నగర్, విద్యా నగర్ చెందిన పలువురు నాయకులు యువకులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమక్షం లో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి లు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెన్షన్ రూ 600 నుండి రూ. 1200 లకు మించి ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్రం లో మాదిరిగా ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజల నుండి వసూళ్లు చేయడమే కాంగ్రెస్ వాళ్లకు తెలుసనీ, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఆరు గ్యారంటీల హామీతో కర్ణాటకలో అధికారం లోకి వచ్చి అమలు చేయక చేతులెతేశారని, 5 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా, లేక 24 గంటలు నిరంతర ఉచిత కరంటు ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలో అలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రం వచ్చిన తోలి నుండే రూ. 200 ఉన్న పెన్షన్ ను వెయ్యికి, వికలాంగులకు రూ. 1500 లకు పెంచారని, ఆ తర్వాత ఆసరా పెన్షన్ ను రూ. 2 వేలకు, వికలాంగులకు రూ. 3వేలకు పెంచారని, త్వరలో ఆసరా పింఛన్ ను రూ. 5 వేలకు, వికలాంగులకు రూ. 6 వేలు చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టామన్నారు. సౌభాగ్య లక్ష్మి పేరుతొ మహిళలకు రూ. 3వేళ పెన్షన్ ను, రైతు బీమా తరహాలోనే పేదలకు కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, మన ప్రభుత్వం ఎకరానికి రూ. 10 వేల పంట సహాయం అందిస్తున్నామని, త్వరలోనే దీనిని రూ. 16 వేలకు పెంచుతామన్నారు. తల్లి కడుపులో బిడ్డ పడగానే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ నుండి మొదలు కొని బిడ్డ చదువుకోవడానికి గురుకులాలు, సన్నబియ్యం తో మధ్యాహ్న భోజనం, ఫీజు రీఎంబర్స్మెంట్, ఉగ్యోగలకు ఉచిత శిక్షణ, రైతు బందు, దళిత బందు, కల్యాణ లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, ఆసరా పింఛన్, బీడీ పింఛన్ వంటి సంక్షేమ పథకాలే కాకుండా చివరి మజిలీ కోసం వైకుంఠ ధామాల ను అభివృద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దావా సురేష్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్,సర్పంచ్ గంగనర్సు రాజన్న,ఉప సర్పంచ్ పద్మ తిరుపతి ,గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పులి శెట్టి శ్రీనివాస్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మోహన్ రెడ్డి, తోట పోసమల్లు మహేష్ సంకర్తన్ మదు గంగారజం నాయకులు షకీల్ , షేర్ ఫయాజ్,భీమ్, నవీన్, ముత్యం, లక్ష్మణ్ వెంకటేష్, గంగారాం శ్రీనివాస్,గంగాధర్,రాకేష్, శేఖర్,మండల మహిపాల్ అజయ్ ,ప్రబు,రాజు, హావేజ్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు ఆరాటం ఎక్కువ

**నల్గొండ :** నేను ముఖ్యమంత్రి అయితా అని ఒకరు.. నేను బుద్దెరఖాన్ అయితా అని ఇంకోకడు.. కాంగ్రెస్ పార్టీలో ఆరాటపడేవాళ్లు ఎక్కువ అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో డజన్ మంది ముఖ్యమంత్రులు అవ్వాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ నన్ను గెలిపించండి నేను ముఖ్యమంత్రి అవుతా అంటున్నారని అన్నారు. అసలు కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదని కేసీఆర్ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మంగళవారం సాయంత్రం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు రకరకాల మాయమాటలు చెప్పి గోల్ మాల్ చేసి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. పార్టీల తరఫున నిలబడే వ్యక్తులనే కాదు.. ఆ పార్టీ తీరు తెన్నుల గురించి కూడా తెలుసుకోవాలని కేసీఆర్ సూచించారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రజల హక్కులు కాపాడుకున్నామని కేసీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీరు, మంచి నీళ్ల కోసం ఎంతో కష్టాలు పడ్డామని చెప్పారు. ఇలాంటి అన్ని సమస్యలను అధిగమించుకున్నామని అన్నారు. దళిత బిడ్డలు ఏళ్ల తరబడి వివక్షకు గురవుతున్నారని కేసీఆర్ అన్నారు. ఓటు ప్రజల తలరాత, భవిష్యత్తును మార్చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రహ్మాండమైన ఆయుధం ఓటు అని చెప్పారు. రాజకీయ నాయకుల కళ్ల ముందు జరిగిన దాన్ని వక్రీకరించే ప్రయత్నం చేస్తారని.. ఏది నిజమో తెలుసుకున్న తర్వాతే ప్రజలు ఓటు వేయాలని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకుని.. వారి హక్కులను కాపాడామని అన్నారు. హుజూర్ నగర్‌కు వారం పది రోజుల పాటు మళ్లీ నీళ్లు వదులుతామని కేసీఆర్ చెప్పారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.1956లో తెలంగాణను ఏపీలో కలపాలని ప్రతిపాదన వచ్చినప్పుడు విద్యార్థులు, ఉద్యోగులు వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఇడ్లీ, సాంబారు గో బ్యాక్ ఉద్యమ సమయంలో కాల్పులు జరిగాయని అన్నారు. ఈ కాల్పుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని.. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కనీసం నోరు మెదపలేదని అన్నారు. వాళ్లు ఏనాడూ ప్రజల కోసం కొట్లాడలేదని చెప్పారు. వారికి పదవులు ఉంటే చాలని.. ప్రజలు ఏమై పోయినా పట్టించుకోరని విమర్శించారు. అసెంబ్లీలో కూడా గందరగోళం సృష్టించారని అన్నారు. ఇక ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు ఏనాడూ నీళ్ల కోసం పోరాడలేదని అన్నారు.

# బద్వేల్ లో తెలుగుదేశం నాయకుల సంతోషాలు

- మిఠాయిలు పంపిణీ



**బద్వేలు** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో మంగళవారం ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం తో తెలుగు యువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు జహంగీర్ భాష ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జహంగీర్ భాష పట్టం ఎల్లారెడ్డి, రామసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్ని చంద్రబాబు నాయుడును అక్రమ కేసు బనాయించి ఆయనను గత 53 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో అన్యాయంగా ఉంచారన్నారు ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని నిజాయితీ మారుపేరైన చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో గ్రహణం వీడిన చంద్రుడిలా బయటికి వస్తాడని రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఎదురు చూశారన్నారు నేడు బెయిల్ మంజూరు కావడంతో ప్రజలతో పాటు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సంతోషంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య మాజీ సర్పంచ్ సింగరయ్య కెవి సుబ్బారెడ్డి సత్తార్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు...

# ఆధార్ డేటా లీక్ ప్రకంపనలు

**బెంగళూరు :** దేశ చరిత్రలో అతి పెద్ద డేటా లీక్ బయటపడింది. 81.5 కోట్ల మంది భారతీయుల ఆధార్ సమాచారం డార్క్ వెబ్‌లో అమ్మకానికి ఉంచారు. ఐసిఎంఆర్ వద్ద అందుబాటులో ఉన్న 81.5 కోట్ల మంది భారతీయుల డేటా డార్క్ వెబ్‌సైట్‌లో విక్రయానికి అందుబాటులో ఉంది. ఇందులో ఆధార్, పాస్‌పోర్ట్ వివరాలతోపాటు పేరు, ఫోన్ నంబర్, చిరునామా వంటి ముఖ్యమైన సమాచారాన్ని హ్యాకర్లు 'బ్రీచ్ ఫోరమ్స్'పై పోస్ట్ చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆధార్‌లో నిక్షిప్తమైన భారతీయుల బయోమెట్రిక్ వివరాల భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది.భారతీయుల డాటా చోరీ విషయాన్ని ముందుగా అమెరికాకు చెందిన సైబర్ సెక్యూరిటీ, నిఘా విభాగమైన 'రీసెక్యూరిటీ' సంస్థ బయటపెట్టింది. అక్టోబర్ 9 న ఖచిఔ0001 అనే మారుపేరుతో పిలిచే ఒక వ్యక్తి 81.5 కోట్ల మంది భారతీయ పౌరుల ఆధార్, ఆధార్ వివరాలను ఉల్లంఘన ఫోరమ్‌లో పోస్ట్ చేసినట్లు రీ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. తమ వద్దనున్న డాటాకు రుజువుగా నాలుగు శాంపిల్స్‌ను కూడా సదరు అజ్ఞాత వ్యక్తి బయటపెట్టారు. ఒక్కో శాంపిల్‌లో లక్ష మందికి సంబంధించిన 'గుర్తించదగిన వ్యక్తిగత సమాచారం (పీఐఐ)' ఉన్నట్టు చెప్తున్నారు. భారత ఆరోగ్య వ్యవస్థపై హ్యాకర్లు దాడులు చేయటం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఢిల్లీలోని ఎయిమ్స్‌పై సైబర్ దాడులు జరిగాయి. సర్వర్లన్నింటినీ తమ స్వాధీనంలోకి తెచ్చుకున్న హ్యాకర్లు ఔట్‌పేషెంట్ విభాగంలోని రోగుల రికార్డులన్నీ ప్రభావితం చేశారు. తాజా కొవిడ్ పరీక్షలు జరిపిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయా వైద్య సంస్థలు సేకరించిన పౌరుల వివరాలు ఐసీఎంఆర్‌కు, జాతీయ సమాచార కేంద్రానికి (ఎన్‌ఐసీ), కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు అందించారు. ఈ మూడు ప్రదేశాలలో ఎక్కడి నుంచి డాటా చోరీ అయిందో తెలియాల్సి ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. లీక్ అయిన డేటాలో భారతీయ పౌరుల వ్యక్తిగత వివరాలతో కూడిన 1,00,000 ఫైల్స్ ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. హంటర్ అనలిస్ట్ ఈ డేటా జెన్యూన్ అని, ఆధార్ కార్డు డేటాను ప్రభుత్వ వెబ్ సైట్‌లోని వెరిఫై ఆధార్ ఫీచర్ ద్వారా సరిపోల్చి చూశాడని తెలిపింది. డాటా చోరీ విషయం తెలిసిన వెంటనే వివిధ ప్రభుత్వ సంస్థలు, మంత్రిత్వశాఖలకు చెందిన ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా డేలా లీక్ గురించి ఐసిఎంఆర్ని అప్రమత్తం చేసింది. అమ్మకానికి కోసం విడుదల చేసిన డేటాను ఐసిఎంఆర్ ప్రధాన డేటాతో సరిపోల్చాలని ఏజెన్సీ కోరింది.

భారతదేశంలోని ఒక పెద్ద వైద్య సంస్థ ఉల్లంఘనను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ప్రారంభంలో, సైబర్ నేరగాళ్లు ఒఎఐటూ సర్వర్‌లను హ్యాక్ చేశారు. 1ః కంటే ఎక్కువ డేటాను స్వాధీనం చోరీ చేశారు. 2022 డిసెంబర్‌లో, ఢిల్లీలోని ఒఎఐటూ డేటాను చైనీయులు హ్యాక్ చేసి రూ. 200 కోట్ల క్రిప్టో కరెన్సీని డిమాండ్ చేశారు. గత నెలలో జార్ఖండ్‌లోని ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్ నుంచి డేటా చోరీకి గురైంది. 3.2 లక్షల మందికి పైగా రోగుల రికార్డులను డార్క్ వెబ్‌లో విక్రయానికి ఉంచారు.

# క్షత్రగాత్రులను పరామర్శించిన భువనేశ్వరి

**విజయనగరం :** విజయగనరం రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. మంగళవారం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న భువనేశ్వరి.. క్షతగాత్రులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, చికిత్స ఎలా అందుతుంది అంటూ బాధితులను అడిగి తెలుసుకున్నారు. రైలు ప్రమాద దుర్ఘటన వివరాలను భువనేశ్వరికి మాజీ మంత్రులు అశోక్ గజపతిరాజు , కళావెంకట్రావు వివరించారు. . పార్టీపరంగా బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ?రైలు దుర్ఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారువిజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 13 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులకు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వచ్చిన నారా భువనేశ్వరి ప్రభుత్వ ఆసుపత్రిలో రైలు ప్రమాద బాధితులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. వైద్యులను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైలు ప్రమాద బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు భువనేశ్వరి పేర్కొన్నారు. భువనేశ్వరి విజయనగరంలోనే ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడుకు - బెయిల్ మంజూరు అయినట్లుగా తెలిసింది.

ఈ అంశంపై నారా భువనేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు బెయిల్ రావడంపై తానే కాదు ప్రజలందరూ సంతోషిస్తున్నారన్నారు. నేడు జనం గెలిచారని.. ఈ సంతోషం అందరిది అని అన్నారు. చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి రావాలని ప్రార్థించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రైలు దుర్ఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత రాజమండ్రికి వచ్చిన భువనేశ్వరి గత 53 రోజులుగా అక్కడే ఉన్నారు. చంద్రబాబు విడుదల కోరుతూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే చంద్రబాబు పట్ల ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. పలు మార్లు రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. భువనేశ్వరికి పలువురు నేతలు మద్దతు తెలుపుతూ పరామర్శించారు.

# ఉత్సవాలు ఏంటీ... సజ్జల మండిపాటు

**విజయవాడ :** చంద్రబాబునాయ విడుదల పై టీడీపీ సంబరాలు చేసుకోడానికి సిగ్గుండాలని ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. చంద్రబాబుకు ఆరోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన అంశంపై ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. . నిజం ఎక్కడ గెలిచింది స్కిల్ స్కామ్ జరగలేదా.. పెండ్యాల శ్రీనివాస్ పారిపోవడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కంటి ఆపరేషన్ చేయించుకోవడం కోసం బెయిల్ మంజూరు చేశారు. వ్యవస్థను మేనేజ్ చేస్తే ఇప్పుడు చంద్రబాబు బయటికీ ఎలా వచ్చారు. నువ్వు రోగీవా.. వీర యోధుడివా అని ప్రశ్నించారు. చంద్రబాబు కేసు మెరిట్ చర్చ జరిగిందా అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పించుకోవడానికి వీలు లేదు. ఇంతకాలం వ్యవస్థలను మేనేజ్ చేశారని సజ్జల ఆరోపించారు. రాజమండ్రి నుంచి ర్యాలీ నిర్వహిస్తామని అంటున్నారని ప్రజలు ఏమనుకుంటారని సజ్జల ప్రశ్నించారు. మధ్యంతర బెయిల్ రాగానే నిజం గెలిచినట్టా అని సజ్జల ప్రశ్నించారు. వ్యవస్థలను చంద్రబాబు మేనేజ్ చేస్తారని సజ్జల విమర్శించారు. స్కిల్ కేసులో డబ్బులు షెల్ కంపెనీలకు దారి మళ్లాయా లేదా అని ప్రశ్నించారు. సానుభూతి కోసం బెయిల్ తెచ్చుకుని.. జనాలకు చంద్రబాబు ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. నిజంగా చంద్రబాబు అనారోగ్యంగా ఉంటే చికిత్స చేయించుకోవాలని అన్నారు. చికిత్స తర్వాత చంద్రబాబు జైలుకెళ్లాల్సిందేనని చెప్పారు. చంద్రబాబు నిర్దోషి అయితే ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మధ్యంతర బెయిల్‌పై స్పందించాల్సిన అంశమే కాదన్నారు.. ఇది కేవలం ఆరోగ్య కారణాల పై ఇచ్చిన మధ్యంతర బెయిల్.. చెప్పుకోవటానికి కూడా న్యూసెన్స్ గా ఉండే చర్మ వ్యాధులు చంద్రబాబుకు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇక, చంద్రబాబుకు ఉన్న చర్మ వ్యాధులను ప్రాణాంతకం అన్నట్లు చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.. మధ్యంతర బెయిల్ వచ్చిందని సంబరాలు చేసుకునే వారికి సిగ్గు ఉందా అంటూ మండిపడ్డారు. కేసు మెరిట్ చర్చ జరిగిందా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇస్తూ.. వ్యవస్థలను మేనేజ్ చేస్తే ఇప్పుడు చంద్రబాబు బయటకు ఎలా వస్తాడు అని ప్రశ్నించారు. . ఇప్పుడు మధ్యంతర బెయిల్ రావటమే మాకు వ్యవస్థలను మేనేజ్ చేసే అలవాటు లేదు అనటానికి ఉదాహరణగా పేర్కొన్నారుచంద్రబాబుకు బెయిల్ రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాయి. లయన్ ఈజ్ బ్యాక్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. దీనిపై సజ్జల మండిపడ్డారు. చంద్రబాబు జైల్లో ఉన్నా.. బయట ఉన్నా పెద్ద తేడా ఉండదన్నారు. బయట ఉంటేనే పొలిటికల్ ఫైట్ ఉంటుందన్నారు.

# బెయిల్ పై వైసీపీసెటైర్లు

**విజయవాడ :** 52 రోజులుగా రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు మరికొన్ని గంటల్లో విడుదలకానున్నారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌తో ఆయన స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో కాస్త ఊరట లభించింది. బెయిల్ ప్రక్రియ పూర్తైతే ఆయన సాయంత్రానికి విడుదల కానున్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడంపై వైసీపీ లీడర్లు వ్యంగ్యంగా స్పందిస్తున్నారు. ఇలా సెటైరిక్ కామెంట్స్ ఎక్కువ చేసే అంబటి రాంబాబు తన ఎక్స్ అకౌంట్‌లో సీరియస్ కామెంట్స్ చేశారు. చంద్రబాబుకు బెయిల్ వచ్చింది నిజం గెలిచి కాదని... కళ్ళు కనిపించడం లేదు అని మధ్యంతర బెయిల్ వచ్చిందని కామెంట్ చేశారు. అంబటి రాంబాబు చేసిన కామెంట్స్‌పై నెటిజన్లు కూడా అదే స్థాయిలో సెటైర్లు వేస్తున్నారు. ఆయనపై పరుషపదజాలంతో విరుచుకుపడుతున్నారు. ఆయనపై ఉన్న ఆరోపణలన్నీ తవ్వి తీస్తున్నారు. జగన్ బెయిల్ విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ఇలా నిమిషాల వ్యవధిలోనే ఈ ట్వీట్ వైరల్‌గా మారిపోయింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ లభించడం సంతోషకరమైన విషయమన్నారు పవన్ కల్యాణ్. సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. చంద్రబాబు అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారని.... అందరం ఆయన్ని స్వాగతిద్దామన్నారు. మధ్యంతరం బెయిల్ రావడం మంచిదే : ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానాన్ని తాము తప్పు పట్టామని తెలిపారు. నోటీసులివ్వకుండా, విచారణ జరపకుండా అరెస్ట్ చేసిన విధానాన్ని గతంలోనే తప్పు పట్టామని చెప్పుకొచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే అరెస్ట్ చేసిన విధానం కరెక్ట్ కాదన్నారు. మధ్యంతరం బెయిల్ రావడం మంచిదే అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# ప్రభాకరరెడ్డి.. ప్రాణపాయా స్థితిలో ఉన్నారు

**హైదరాబాద్ :** నిన్న జరిగిన ఘటన నేపథ్యంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నాము అని మంత్రి హరీశ్ రావు తెలిపారు. డాక్టర్లు వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షిస్తున్నరు.. ఆరోగ్యం ప్రస్తుతం కుదుటపడింది.. ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం ఐసీయూలో ట్రీట్మెంట్ కొనసాగుతోంది.. ఇంత ప్రాణాపాయ స్థితిలో ఉంటే.. కోడికత్తి అని చిల్లర మాటలు మాట్లాడుతున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దిగజారుడు.. దివాలకోరు రాజకీయాలు చేస్తున్నారు.. పోలీసులు విచారణ సాగుతోంది.. తని ఫోన్ కాల్స్ ట్రేస్ చేస్తున్నారు.. రాజకీయంగా కొట్లాడాలి.. గాని ఇలా చిల్లర హత్య రాజకీయాలు చేయకూడదు అంటూ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నాం.. పదేళ్లు అధికారంలో ఉన్నాము కానీ ఎక్కడ ఎప్పుడు ఇటువంటి రాజకీయాలు చేయలేదు.. పగ ప్రతీకారాలు.. లేని రాజకీయం చెయ్యలేదు.. ఎన్ని కేసులు ఉండేవి?ఇప్పటివరకు.. పని నీ నమ్ముకుని మేము ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేశాము.. తెలంగాణ ప్రజలు ఇటువంటి చర్యలను ఒప్పుకోరు.. పెద్దగా ఇటువంటి హర్షించరు.. ఎన్నికల కమిషన్ పరిధిలో ఉంది కాబట్టి భద్రత కూడా పెంచాలని కోరుతూన్నాము అని ఆయన అన్నారు.

హెల్త్ బులెటిన్ విడుదల తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాలో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం హాట్ టాపిక్ గా మారింది. అయితే నిన్న కొత్త ప్రభాకర్ పై రాజు అనే వ్యక్తి చేసిన దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దాడిలో తీవ్ర గాయాలపాలైన ప్రభాకర్‌రెడ్డికి డాక్టర్లు సుమారు నాలుగు గంటల పాటు కష్టపడి సర్జరీ చేశారు. చిన్న ప్రేగుకు నాలుగు చోట్ల గాయాలు కావడంతో, పది సెంటీమీటర్ల మేర చిన్నపేగును తొలగించినట్లు యశోదా ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. గ్రీన్ ఛానెల్‌తో హైదరాబాద్‌కు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని తరలించకపోతే మరింత ఇబ్బంది అయ్యేదని యశోదా హస్పటల్ వైద్యులు పేర్కొన్నారు. రక్తం కడుపులో పేరుకుపోయిందని వారు తెలిపారు. ప్రేగుకు నాలుగు చోట్ల గాయాలు కావడంతో సర్జరీ చేయడం ఆలస్యం అయ్యిందని డాక్టర్ల చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రభాకర్ రెడ్డికి ఐసీయూలో చికిత్స కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మరో పది రోజుల పాటు ఆస్పత్రిలోనే ఉండాల్సి వస్తుందని చెప్పారు.అయితే ఈరోజు యూనిట్ హెడ్ డాక్టర్ విజయ్ కుమార్ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. నాలుగు గంటల ఆపరేషన్ అనంతరం.. పోస్ట్ ఆపరేటివ్ కోసం.. ఎఅఐ కి షిఫ్ట్ చేసామన్నారు. బీపీ సాధారణంగా మెయింటైన్ అవుతుందన్నారు. ఇప్పుడే ఆరోగ్యం కుదుటపడింది అని చెప్పడానికి లేదని అన్నారు. అందుకే ఎఅఐ లోనే ఇంకో నాలుగు రోజులు ట్రీట్మెంట్ కొనసాగిస్తామన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం స్టేబులు గా ఉందని డాక్టర్ ప్రసాద్ బాబు తెలిపారు. అన్ని వైటల్స్ నార్మల్ గా ఉన్నాయన్నారు. కన్సియస్ గా ఉన్నారని, రికవరీ ప్రాసెస్ గురించి ఆయనకి వివరించామన్నారు. యాంటీ బయోటిక్స్ ఇస్తున్నామని తెలిపారు. వారం పాటు రెస్ట్ అయితే అవసరం ఉందని అన్నారు. ఇన్ఫెక్షన్ తాలూకు లక్షణాలు ఉన్నాయన్నారు. అందుకే ప్రతిరోజూ అబ్జర్వేషన్ లో ఉంచామన్నారు. పదిహేను రోజులు తరువాత స్టిచ్చేస్ తీస్తామని తెలిపారు. ఇది మేజర్ సర్జరీ గానే చెప్పొచ్చన్నారు. రికవరీకి కొంత సమయం పడుతుందని స్పష్టం చేశారు. చిన్న గాటు లాగే ఉంటుంది.. కానీ లోపల పేగుల దగ్గర పెద్ద కత్తి పోటు కాబట్టి కొంత సమయం పడుతుందని వైద్యులు తెలిపారు.

# చంద్రబాబును జైల్లో పెట్టి లబ్ధి పొందాలని చూశారు

- అరకు పార్లమెంట్ కోశాధికారి వాంతల నాగేశ్వరరావు



**అరకులోయ** స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసుల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఏపి హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి శ్రేణులు అభిమానులు కించుమండ గ్రామంలో స్వీట్లు పంచిపెట్టి టపాకాయలు కాల్చి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ ఆనందంలో మునిగారు. చంద్రబాబును బెయిల్ మంజూరైన సందర్భంగా టిడిపి అరకు పార్లమెంట్ కోశాధికారి వాంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు మీద వ్యక్తి గత కక్ష పెట్టుకొని తప్పు లేకపోయినా కేసులు పెట్టారనే విశయం తెలుగు ప్రజలందరికీ తెలిసిపోయింది అని అన్నారు. అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచి లబ్ధి పొందాలని జగన్ సూచరని వి.నాగేశ్వరరావు విమర్శించారు. 45ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు చిన్న తప్పు చేయలేదని పార్టి ఎవరు తప్పు చేసిన అయన సహించారు. చంద్రబాబును జగన్ 52రోజులు జైల్లో పెట్టించారని నాగేశ్వరరావు మండిపడ్డారు బెయిల్ పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేస్తే రాత్రికి రాత్రే చంద్ర బాబు పై లిక్కర్ కేసు పెట్టించిన సైకో అని నాగేశ్వరరావు దుయ్యబట్టారు ఈ రోజు తమకు న్యాయం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ మాజీ ఎంపిటిసి సాకేరి అర్జున్ హరిబారికి నర్శయ గెమ్మెలి దామోదర గెమ్మెలి రాము బంటు శివ గందల రూపేష్ గొంజోరి జోగులు సీదరి గుండన్న వంతాల చంటి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంలో అత్మహత్యాయత్నం

**మదనపల్లె** తాను 20 ఏళ్లుగా నివసిస్తున్న స్థలానికి అనుభవ పట్టా ఇవ్వలేదని, పలుమార్లు రెవిన్యూ అధికారులు తనను తిప్పుతున్నారని ఆవేదనకు గురైన ఓ వ్యక్తి మదనపల్లె సబ్ కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అధికారులు ఒక్క సారిగాగ్భ్రాంతికి గురయ్యారు.అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చెందిన తలారి శ్రీరాములు రామసముద్రం చెక్ పోస్టు వద్ద ఉన్న గుడిసెలో 25 ఏళు గా నివసిస్తున్నాడు. ఈ స్థలానికి సంబంధించి ఆయనకు ఐదు సెంట్లకు అనుభవ పట్టా ఇవ్వాలని పలుమార్లు రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు ఆ స్థలం తమదేనంటూ శ్రీరాములు పై దౌర్జన్యం చేశారు. దీనిపై తనకు న్యాయం చేయాలని ఇది వరకే అధికారులకు అర్జీలు ఇచ్చాడు. అయినా తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శ్రీరాములు మదనపల్లి ఆర్డీవో మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వచ్చి, అర్జీ సమర్పించారు. దీనిపై ఇరు వర్గాలను విచారించి న్యాయం చేస్తామని, ఆర్డీవో మురళి హామీ ఇవ్వగా, దీనికి మనస్తాపం చెందిన శ్రీరాములు జేబులో నుంచి పురుగుమందు తీసి ఆర్డిఓ ఎదుటే తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి బాధితుడికి ప్రథమ చికిత్స అందించి, 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇటువంటి చర్యలకు పాల్పడితే పోలీసు కేసు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## వైకాపా హయంలో

# విద్యావైద్యానికి ప్రాధాన్యత

**మదనపల్లె** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్ భాష తెలియజేశారు. నేడు మదనపల్లె మున్సిపాలిటీ 17వ వార్డుకు సంబంధించి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్మన్ షమీంఅస్లాం, మున్సిపల్ కమిషనర్ ప్రమీళ, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జగనన్న సురక్ష పథకం కింద ప్రజలకు వివిధ రకాల మున్సిపల్, పంచాయతీ సేవలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద సర్వే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పుట్ట మధు గెలుపు కోసం శ్రమిస్తున్న

## మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గం లోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన నాయకుడు పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మైదుపల్లి గ్రామపంచాయితీ ఒడ్డెర కాలని 8 వ వార్డు లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతులను విడుదల చేసి గడపగడపకు బి ఆర్ఎస్ మేనిఫెస్టోను పుట్ట మధు మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు లీడర్లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఇప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మన నాయకులది బి ఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలపై కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. రైతుబంధు. రైతు బీమా. దళిత బంధు. బీసీ బందు. మైనారిటీ బందు. గృహలక్ష్మి అనేక పథకాలపై విస్తృతంగా ప్రజల ముందు ఉంచాలని ఈ విధంగా తెలియజేయడం జరిగింది. పుట్ట మధుకర్ గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులు ఉన్నాయి కనుక మన. నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధుని మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా బారి మెజారిటీ తో గెలిపించాలని మండల పార్టీ ఉపధ్యక్షుడు వేల్పుల గట్టయ్య .మండల బి. సి . సెల్ అధ్యక్షుడు పెట్టేం రామస్వామి. గ్రామశాఖ అధ్యక్షుడు చేపురిషెట్టి కొమురయ్య. అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు.కుంట రాజమణి పోచెట్టి.పంతింగి లక్ష్మన్.అప్పని రాజయ్య గుమ్మడి సంతు.పెద్దింటి గణేష్.కుంట దేవదాస్.కుంట కుమార్.ఉప్పు కోమిరెల్లి. మక్కల శ్రీనివాస్.మల్లేష్.జెట్టి గణేష. కుంట తిరుపతి.చెల్ల స్వామి.వల్లెపు గంగారాజు. రమేష్. దేవల్ల భూమయ్య.చెంబటి నాంచరయ్య. గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ గ్రామంలో

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు

**ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గం ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్. గ్రామము లో తిరుగుతూ కాంగ్రెస్ విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తిరుగుతూ ఆరు గ్యారంటీల కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చొప్పరి సదానందం సర్పంచులు ఎంపీటీసీలు అడవి శ్రీరాంపూర్ గ్రామ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాహన తనిఖీల్లో రూ .69 లక్షల నగదు పట్టివేత



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) చందానగర్ పోలిస్ స్టేషన్ పరిధిలో రూ .69 లక్షల నగదు సీజ్ చేశారు.చందానగర్ ఎస్ఓటి మాదాపూర్ పోలీసులు చందానగర్ మెయిన్ రోడ్ బస్ స్టాప్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తీసుకువెళుతున్న వ్యక్తిని ప్రసన్న బాలకృష్ణ వద్ద రూ.69 లక్షలు పట్టుకున్నారు. పట్టుకున్న నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించారు.

## గచ్చిబౌలి కరెంట్ ఆఫీస్ ఏడి పై ఏసీబీ రైడ్

**- రూ. 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన ఎ డి ఈ రాము**






శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)గచ్చిబౌలి కరెంటు ఏడిఈ ఆఫీసులో మంగళవారం ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు. ఏసీబీ డిఎస్పి కె వీరభద్రయ్య తెలిపిన వివరాల ప్రకారంనాకరం గూడ లోని ఒక గృహ అవసరం కోసం కరెంటు మీటర్ కోసం అప్లై చేసుకోగా 30,000 డిమాండ్ చేశారని అయితే ఆ కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పందం గురించి కొన్ని మంగళవారం సదరు కంప్లైంట్ దారుడు డబ్బులు ఎ డి ఇ రాము ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కంప్లైంట్ దారి వచ్చిన ఫిర్యాదు పై దర్యాప్తు చేయగా ఏడిఈ ఆఫీసులో 20000 తో పాటు మిగతా లక్ష రూపాయలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. లెక్కలోకిరాని ఈ లక్ష రూపాయలపై కూడా దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అంగన్వాడి సెక్టార్ మీటింగ్లో బేటి బచావో బేటి పడావో.

**సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని మండల కేంద్రంలోని సిడిపిఓ ఆఫీస్లో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో ఆడపిల్లని రక్షిద్దాం ఆడపిల్లని చదివిద్దాం పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలిక మహిళల పైన జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని, ఐ సి డి ఎస్ సఖి సేవలు గురించి చెప్పడం జరిగింది. అలాగే జెండర్ స్పెషలిస్ట్ జే. సుచరిత మాట్లాడుతూ టోల్ ఫ్రీ నంబర్లను 181,1098 మరియు ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య పొదుపు యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ , డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ సి.హెచ్. సంధ్య, అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు పాల్గొనడం జరిగింది.

## 6 గ్యారంటీ కార్డు పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

**ఎగ్లాస్ పూర్ లో పలువురు కాంగ్రెస్ లో చేరిక**

**ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గం లోని రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో పార్టీలో చేరుతున్న వారికి ఈ సందర్భంగా ఆయన స్వాగతం పలికారు. సోమవారం రాత్రి మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గడ్డం కుమార్ యాదవ్, పసరగొండ లింగయ్య, ఆర్ల లక్ష్మణ్, గండిగ భాను చందర్ యాదవ్ తో వందమంది బిఆర్ఎస్ కు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఆయన కాండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి పేరవేణి లింగయ్య యాదవ్, మంథని సత్యం, ప్రభాకర్ రెడ్డి, బొద్దు శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పేర వేణి రాజేష్, మంథని సంపత్, కల్వచర్ల శంకర్, ఆర్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు..!!

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా.. నాగులుమీరా.**




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) భద్రాద్రిజిల్లా నుండి ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా షేక్ నాగుల్ మీరా ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికైనారు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామం మారుమూల ప్రాంతం నుండి విద్యార్థి సంఘ నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి భద్రాద్రి కొత్తగూడెం అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న షేక్ నాగుల్ మీరా అక్టోబర్ 29,30 హైదరాబాదు నగరంలో జరిగిన రెండవ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవంగా రెండోసారి ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ తన మీద విశ్వాసం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్..!

**- నగదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్న ఎస్సై పురుషోత్తం.**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఏడుగురు పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన జూలూరుపాడు మండల పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్ఐ పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్న సమయంలో కాకర్ల గ్రామ శివారులో గల వ్యవసాయ పొలాల్లో పేకాట ఆడుతున్నారన్నా పక్కా సమాచారం మేరకు సిబ్బందతో దాడులు నిర్వహించామని . ఈ సందర్భంగా కాకర్ల గ్రామానికి చెందిన వ్యక్తులు ఏడుగురు పట్టుబడినారని, వారి వద్ద నుంచి రూ. 2,600 నగదు నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని. పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని. పేకాట, కోడి పందాలు, పీడీఎస్ బియ్యం దందా వంటి చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై పురుషోత్తం హెచ్చరించారు.

## బీజేపీ,కాంగ్రెస్ కు ప్రజా సంక్షేమం అక్కర్లేదు

**మాధవరం కృష్ణారావు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అల్లాపూర్ డివిజన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఒకప్పుడు అల్లాపూర్ డివిజన్ లో సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ఏ విధంగా ఉంది, నేడు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని రోడ్లు, డ్రైనేజ్, కరెంట్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు అల్లాపూర్ డివిజన్లో అత్యధిక మందికి ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా నేడు గల్లి గల్లికి సిసి రోడ్లు, ఇండోర్ స్టేడియంలు, ట్రాఫిక్ సమస్య అరికెట్టడనికి ఈ ప్రాంత వాసులకు కైతలపూర్ ఫ్లై ఓవర్ నిర్మించామని తెలిపారు. వర్షం వస్తే అల్లాపూర్ లో ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారని నేడు నాళాలు అభివృద్ధి చేసి ఆ సమస్యను అరికెట్టామని చెప్పారు. అంతే కాకుండా శివాజీ నగర్ లో రోడ్డు సమస్య ఉంది అని ఒక మహిళ తెలపగా స్వయంగా తానే రంగంలోకి దిగి ఆ పనులు పూర్తి చేశామని అన్నారు.అంతే కాకుండా అన్ని ప్రాంతాలలో స్మశాన వాటిక లు అత్యాధునిక సదుపాయాలతో నిర్మించారుమని అన్నారు. 18 వ సర్వే నంబర్ లాండ్ సమస్యలు పరిష్కారం చేసి ముస్లిం హిందూ వారికి పాఠశాలలు నిర్మించ బోతున్నం అని అన్నారు. అలాగే వివేక నంద నగర్ లో కమిటి హాల్ నిర్మించి ప్రజలకు అందిస్తాం అని హామీ ఇచ్చారు ఇక బీజేపీ కాంగ్రెస్ వాళ్లకు అభివృద్ధి గురించి మాట్లాడకుండా కేవలం మాధవరం కృష్ణారావు నీ ఓడించాలి అంటున్నారు అంటే చివరికి ఎంత దిగజారి ఉన్నారో అర్దం చేసుకోవాలన్నారు. దీన్ని బట్టి అర్దం అవుతుంది వారికి ప్రజా సంక్షేమం అక్కర్లేదు అధికారం తప్ప అని ఎద్దేవా చేశారు. అన్ని విధాలుగా అల్లాపూర్ డివిజన్ ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దామని అన్నారు.గతంలో ఇక్కడ ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించారని వారికి నా పాదభి వందనాలు అంటూ ఇపుడు జరుగబోయే ఎన్నికల్లో కూడా అభివృద్ధి కి పట్టం కడతారు అని కారు గుర్తుకు ఓటు వేసి తనని అఖండ మెజారిటీతో గెలిపిస్తరన్నారు.

## అడుగడుగునా మంగళహారతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**బండారి లక్ష్మారెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన**



కాప్రా (ప్రశ్న న్యూస్) మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కేబుల్ చౌరస్తా నుండి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదలైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. తమ అభిమాన నాయకుడు రావడంతో దారి పొడవునా గులాబీ పూలు జల్లుతూ, పుల దండలు వేసి శాలువాలతో సత్కరిస్తూ, మంగళ హారతులిస్తూ మహిళా ఓటర్లు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అందరినీ ఆత్మీయంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతూ గులాబీ సైన్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## నేర చరిత్ర కలిగిన పార్టీని ఆదరిస్తారా

## : రావుల శ్రీధర్ రెడ్డి

**కెసిఆర్ పాలనను చూసి జీవించుకో**

**లేకపోతున్న కాంగ్రెస్ నాయకులు**

**రాష్ట్రంలో హ్యాట్రిక్ కొట్టడం ఖాయం**

**బండారి లక్ష్మారెడ్డి కి ప్రజలు హారతులతో**

**స్వాగతం పలుకుతున్నారు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన చూసి కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు ఓర్వలేక కుళ్లు కుతంత్రాలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై జరిగిన దాడిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక హత్యా రాజకీయాలకు తెర లేపారని దుబ్బాక ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రాణాలతో బయటపడ్డాడని జరగరాని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టడం ఖాయమని ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముచ్చటగా ప్రమాణ స్వీకారం చేస్తాడని కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు మతి పోయిందని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన రోజుల్లో హైదరాబాదులో అల్లకల్లోలం సృష్టించి ముఖ్యమంత్రులను మార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే చెందుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రోజుకో ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేయవలసి వస్తుందని ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి గురించి ఎక్కడ మాట్లాడటం లేదని నేనే ముఖ్యమంత్రి అవుతానని ప్రతి ఒక్క నాయకుడు చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రజా సమస్యలను తీర్చడంలో ప్రజలకు అండగా నిలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ నాయకులు బన్నాల ప్రవీణ్, అరటికాయల భాస్కర్, హబ్సిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి. వి.చారి, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి ముస్తాక్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుట్ట మధు గెలుపు కోసం

## కష్టపడుతున్న మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి



మంథని( ప్రశ్నన్యూస్ )మంథని మున్సిపల్ 11వ వార్డు మర్రివాడ మహిళలు. కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ కార్యక్రమంలో మంథని మర్రివాడలోని మహిళలు ప్రచారం చేస్తూ కెసిఆర్ ప్రవేశపెట్టిన స్కీములపై స్కీములపై అవగాహన చేస్తూ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పుట్ట మధు గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు వారి వెంట పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సూచన

జగిత్యాల(ప్రశ్న న్యూస్)రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావణంరంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు భారత ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని, కమీషన్ ప్రకటించిన నేపథ్యంలో మాడల్ కోడ్ అమలులోకి రావడం జరిగిందని అన్నారు. వచ్చే నెల 3 వ తేదిన నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నవంబర్ 10 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందని, నవంబర్ 13 న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 15 వరకు అభ్యర్థుల నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. నవంబర్ 30 న పోలింగ్ నిర్వహించడం జరుతుగుందని అన్నారు. డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత అక్టోబర్ 4 న ప్రకటించబడిన రెండవ ఎస్.ఎస్. ఆర్. జాబితా ప్రకారం జిల్లాలోని కొరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలలో 6,87,952 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ నెల 31 తో ముగిసిపోతున్నదని తెలిపారు. తొలగించబడిన ఓటర్ల వివరాలను మదర్ రోల్ లో డిలిషన్ అని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అట్టి జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగాను, ఇతర పార్టీల వారికి జాబితాల కోసం నిర్ణిత డబ్బు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఓటరు ఇన్ఫర్మేన్ స్లిప్పులను ఆయా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణి చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు, దివ్యాంగులకు, వయో వృద్ధులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాల లోకేషన్లు మార్చడం జరిగిందని, అట్టి వివరాలను రాజకీయ




పార్టీల వారికీ అందించడం జరిగిందని, ఆయా పార్టీల వారు సంబంధిత ఓటర్లకు తెలియపరిచి సహకరించాలని కోరారు. ఇప్పటివరకు అందించిన సహకారంతో పాటు రానున్న పోలింగ్ సమయంలో కూడా సహకరించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు పరుస్తున్నామని, అక్రమ నగదు, మద్యం రవాణా ను అరికట్టడానికి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి టీం లు నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతున్నాయని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొదలైన రాజకీయ వేడి.ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మన్సూరాబాద్ డివిజన్ లో దిండు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు దాదాపు 500 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు.వారినీ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలతో స్వాగతం పలికిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ .ఈ సందర్భంగా మధుయాష్కిమాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అధికార పార్టీపై తిరుగుబాటు మొదలైందని, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అమలు కానీ వాగ్దానాలు చేయడం అధికార పార్టీకి పరిపాటి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం సొంత లాభం కోసం పార్టీలు మారుతున్న నాయకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సామ మహేశ్వర్ రెడ్డి, శంకర్,సంతోష్, జానకి,రాణి పార్వతి, రామచంద్రం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ఐక్యమత్యంకు పునరంకితమవుదాం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) దేశ ఐక్యమత్యం కు, సమగ్రత భద్రతను కాపాడటానికి పునరంకితమవుదామని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లో వివిధ శాఖ అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి పునరంకితమవుతామని, తోటి వారందరిలో సందేశాన్ని విస్తరించడానికి కృషి చేస్తారని సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికథ చర్యల వల్ల లభ్యమైన దేశ అంతర్గత భద్రతను పటిష్టపరచడానికి తోడ్పాటు అందిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికల పెరుగుతున్న జోష్

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు, మైనార్టీ సోదరులు



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.అబ్దుల్లాపూర్ మెట్ మండలం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నసీరుద్దీన్ బృందం,బాటసింగారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు సాలం ఖాన్,పసుమాముల గ్రామం నుండి బిజెపి నాయకులు, మంచాల మండలం చాంద్ ఖాన్ గూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ గ్రామ యువకులు,అబ్దుల్లాపూర్ మెట్ పెద్ద అంబర్ పేట పరిసర ప్రాంతాల ఆర్ఎంపి వైద్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి పూర్తి సంఘీభావం తెలియజేయడం జరిగింది. వీరందరితో పాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ని కలవడం జరిగింది.

# బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ బి ఎల్ ఎన్ గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మరియు రూరల్ మండలాల గ్రామ స్థాయి బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలకు వివరించి, ఎన్నికల్లో అనుసరించవలసిన విధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జడ్పీ చైర్పర్సన్ ధావ వసంతా ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుంద, సురేందర్రావు, ఎంపీపీలు రాజేంద్రప్రసాద్,ములసపులక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ లు, రైతుబంధు సమితి నాయకులు ,సర్పంచులు, ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిదులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటు అందించండి



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎల్ బి నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి,శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు నందు వాకర్స్ సభ్యులను,చుట్టుపక్కల కాలనీవాసులను కలవడం జరిగింది.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క వాకర్స్ సభ్యుల మద్దతు మీకు తప్పకుండా ఉంటుంది అని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క మద్దతుకు నా ధన్యవాదాలు అని తెలిపారు.ఇట్టి చెరువును అన్ని విధాలుగా సుందరికారణ చేయడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న యోగ షెడ్డు మేము నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.ఎల్ బి నగర్ నియోజకవర్గన్నీ అభివృద్ధి విషయంలో అన్ని రకాలుగా ముందంజలో ఉందని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి.వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో తీర్చిదిద్దుతామని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.మరోసారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,ఈశ్వరమ్మ యాదవ్,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,జగదీష్ యాదవ్ మరియు వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘ ఆత్మీయ సమావేశం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్ బి నగర్ నియోజకవర్గ కురుమ సంఘ ఆత్మీయ సమావేశం నాగోల్ డివిజన్ పరిధిలోని ఎగ్గే మల్లేశం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుమ సంఘ సభ్యులు అందరి మద్దతు సుధీర్ రెడ్డి కి ఉంటుంది అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కురుమ సంఘ భవనం కోసం మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు కొకపేట నందు స్థలం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకంతో కురుమల ఆర్థిక పరిపుష్టి చెందుతున్నారని స్థానిక ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం,దయనంద్ గుప్తా గార్లు మరియు పలువురు కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) పట్టణ ప్రాథమిక కేంద్రంలో, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రతి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న ఆరోగ్యం మహిళా కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం పరీక్షలు నిర్వహించబడును అని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయపాల్ రెడ్డి తెలిపారు. దీనికి గాను మహిళలకు వచ్చే మూడు రకాల క్యాన్సర్లను గుర్తించడానికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తహీనత, అధిక బరువు, నెలసరి సమస్యలు లేడీ డాక్టర్ ద్వారా పరీక్షించబడునని రొమ్ములో గడ్డలు ఉన్నట్లయితే హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రికి పంపి అక్కడ తగు చికిత్స చేయబడునని రేడియేషన్ అంతేకాకుండా థైరాయిడ్, సి బి పి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. జిల్లా మొత్తంలో ఏడు కేంద్రాలు కొనసాగుతున్నాయని, వీటిలో మూడు జగిత్యాల పట్టణంలో ఉన్నాయని ప్రతి మంగళవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపరచుకోవాలని ఉప వైద్యాధికారి తెలిపారు.

# కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి ఆశీర్వదించండి



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందనం చెరువు సమీపంలో మార్నింగ్ వాక్ పాల్గొని అక్కడికి వచ్చిన వాకర్స్ తో మాటామంతి నిర్వహించారు. అందరినీ మర్యాదపూర్వకంగా పలకరించి,అభివృద్ధి చేశాను ఆదరించండి నేను మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిలుచున్నాను.కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# టీం సాయి హత్యకు భారీ కుట్ర

## సుపారీ ఇచ్చి చంపించాలని చూస్తున్న ప్రత్యర్థులు

## పోలీసులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి



అల్వాల్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో అల్వాల్ సర్కిల్లో ఎక్స్ సర్వీస్ మెన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, అక్రమాలపై నిత్యం ప్రశ్నిస్తూ, పోరాటం చేస్తూ బాధితులకు అండగా ఉంటున్న బీసీ నాయకుడు, బీజేవైఎం జాతీయ కోశాధికారి, టీం సాయి సంస్థ ఫౌండర్ మెంబెర్, ఎక్స్ సర్వీస్ మెన్ కుమారుడు పీఎం సాయి ప్రసాద్ పై ఈ మధ్య ఒక అనుమానస్పద వ్యక్తి సాయి ప్రసాద్ ని హత్య చేయడానికి అర్ధ రాత్రి తన ఇంటిలో ప్రవేశించి రిక్కి నిర్వహించారాని తమకు తెలిసిందన్నారు. దేశ రక్షణ కోసం బార్డర్లో పనిచేసిన మేము ఒక మాజీ సైనికుడు కుమారుని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసని, సాయి ప్రసాద్ జోలికొస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఎచ్.ఎస్. చౌహాన్, మోహన్ పాతక్, నవీన్ ముదిరాజ్, డి.కె. సింగ్, కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజల గోస - బిజెపి భరోసా

**గడప గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తం.**
**కాంగ్రెస్ లో గెలిచిన వారు పక్క పార్టీలకు వెళ్లారని ప్రజలకు గ్యారంటీ ఇవ్వండి.**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి**



జగిత్యాల (ప్రశ్న న్యూస్) కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇతర పథకాలకు దారి మల్లించి, కేంద్రం పైసా ఇవ్వలేదని బద్నామ్ చేసే కుట్రకు బిఆర్ఎస్ తెరలేపిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో ప్రజల గోస - బిజెపి భరోసా పేరుతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ తాటి పెల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ రావడం లేదని, ఒకవేళ భగీరథ నీళ్లు వచ్చి, తాగే వారు బీఅర్ఎస్ కు ఓటయ్యాలని, నీళ్లు రావడం లేదనే వారు మాత్రం బిజెపికి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, మోదీ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మల్లించి, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రజలను దారి మల్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏనాడైనా నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమం కొరకు దీక్షలు చేశారా? ధర్నా లు చేశారా? ఏనాడైనా శాసన సభలో నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలు లేవనేత్తారా? అని ఆమె ప్రశ్నించారు. ఇంకా రెండేళ్లు పదవికాలం ఉండగ, పదవుల కోసం వేంపరలాట ఎందుకు? అని జీవన్ రెడ్డికి శ్రావణి చురకలు అంటించారు. ఇన్నేండ్లు మహిళలతో ఓట్లు వేసుకున్నారని, ఈ సారి మహిళలకు అవకాశం ఇవ్వలని శ్రావణి డిమాండ్ చేశారు.ప్రజల గోస - బిజెపి భరోసా యాత్ర పేరుతో గడప గడప కు వెళ్తున్నామని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో గ్రామాలు, పట్టణాలకు మరింత నిధుల వరద వచ్చి, ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.రైతు రుణమాఫీ చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అక్షేపించారు. తెలంగాణా ప్రభుత్వం ఎకరాకు 10వెలు ఇస్తే, బిజెపి ప్రభుత్వం ఎకరాకు సుమారు 24,600/- సబ్సిడీ, సమ్మాన్ నిధుల కింద విడుదల చేస్తుందన్నారు.రైతుల కోసం బిజెపి కన్నా బీఅర్ఎస్, కాంగ్రెస్ లు చేసింది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్)ఇబ్రహీంపట్నం నియజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండించారు. 2014, 2018 ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో లేని అలజడులు మళ్లీ కాంగ్రెస్ సృష్టిస్తుందన్నారు. అభ్యర్థులపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు చెప్పుకొని ఓట్లు అడగాలి కానీ హత్య రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదన్నారు. అలజడులు సృష్టిస్తే ప్రజలు తగిన గునుపాటం చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంస్కృతి లేదన్నారు. ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని పిసిసిని ఆ పార్టీ నాయకత్వం ఖండించాలని కోరారు.వెంటనే క్షమాపణ చెప్పాలి. దాడికి ప్రేరేపించిన వారిపై సైతం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు, దాడులను రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో లిక్యాడర్ లేని కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తల వెంటపడుతుందన్నారు. మళ్లీ తమ కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ పార్టీ విధానాలు చెప్పుకొని ఓట్లు అడగాలని బీఆర్ఎస్ కార్యకర్తలను గురి చేస్తే సరికాదన్నారు.

# పట్టుదలతో అద్భుతాలు సృష్టించగలం : గవర్నర్ డాక్టర్ తమిళిసై

**ఘనంగా ఓయూ 83వ స్నాతకోత్సవం**
**1024 మందికి పిహెచ్డి పట్టాలు ప్రధానం**
**58 మందికి బంగారు పథకాలు**



ఓయూ (ప్రశ్న న్యూస్) జీవితం సవాళ్లతో కూడుకుందని, ప్రతి సవాల్ ను అధిగమించినప్పుడే అద్భుతాలు సృష్టించగలమని ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ పేర్కొన్నారు. విజయానికి ఎలాంటి దగ్గరి దారులు లేవని...శ్రమ, పట్టుదల ద్వారానే విజయతీరాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవం మంగళవారం యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఓయూ చరిత్రలో తొలిసారిగా ఒకే సారి 1024 మంది విద్యార్థులు పీహెచ్డీ పట్టాలు పొందారు. యునివర్సిటీ పరిధిలో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 58 మంది విద్యార్థులు గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకున్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ కఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రపంచంలోనే అత్యుత్తమ కంపెనీల్లో ఒకటైన అడోబ్, అధ్యక్షుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి శంతన్ నారాయణ్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన 1024 మంది విద్యార్థులు శంతన్ నారాయణ్, ఓయూ వీసీ ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మాట్లాడుతూ...విద్యార్థుల జీవితాలకు అధ్యాపకులు దిక్సూచిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా అత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని... ప్రతి సందర్భంలోనూ ధైర్యంతో, సంతోషంతో ముందుకు సాగాలని చెప్పారు. ప్రతి విభాగంలోనూ బంగారు పతకాలు అందించేందుకు దాతలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వతహాగా ప్రేరణ పొందుతూ, ఎదగాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన శంతన్ నారాయణ్ మాట్లాడారు. ఇక్కడ చదువుకుని ప్రపంచ అగ్రగామి సంస్థకు నాయకత్వం వహించటం ఆనందం గా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్నత స్థాయికి ఎదిగే సామర్థ్యం ఉంటుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు అడోబ్ ఉత్పత్తుల్లో అడోబ్ ఫొటోషాప్ అత్యంత ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు. వినూత్న ఆలోచలతో 42ఏళ్ల క్రితం అమెరికా వెళ్లానని, ఉస్మానియాలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. వృత్తిపరమైన ప్రపంచంలో విజయాలు, ఆవిష్కరణలకు అంతులేని అవకాశాలున్నాయని గుర్తు చేశారు. మార్పును స్వీకరిస్తూ, ఉద్దేశాలకు కట్టుబడి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మినారాయణ, పాలకవర్గ సభ్యులు, పన్నెండు ఫ్యాకల్టీల డీన్లు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలకు పాల్పడుతోంది

**: మోతె శోభన్ రెడ్డి**



తార్నాక (ప్రశ్న న్యూస్) ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి మండిపడ్డారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని విపక్షాలకు హితవు పలికారు. మృదుస్వభావి, సామ్యులు అయిన కొత్త ప్రభాకర్రెడ్డి రెండు సార్లు ఎంపీగా గెలిచి, మూడోసారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగితే దాడి చేయడం హేయమని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దోషులు ఏ స్థాయి వారైనా వదలకూడదని కోరారు. కాంగ్రెస్ పార్టీ రక్తచరిత్రతో అనునిత్యం రాష్ట్రాన్ని అల్లకల్లోల పరిచి, ఆర్థికంగా అస్థిరపరిచి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని దుయ్యబట్టారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని అర్ధమై, నీచ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. నిజమైన కాంగ్రెస్ వాదులంతా ఆ పార్టీని వీడిపోవడంతో రేవంత్ బ్యాచ్కు ఓటమి తప్పదని అర్థమైందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ కుటిల రాజకీయాలు రాష్ట్రాన్ని కబలించకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీని కనుచూపుమేరలో లేకుండా తరిమేసేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పాత పథకాలు, కొత్త మాటలు బండి రమేష్

- నేను అడుగు పెట్టితే విజయం తధ్యం.కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ బండి
- రోడ్లు,డ్రైనేజీ,తాగు నీరు ఇస్తే అభివృద్దాని ప్రశ్న
- కూకట్పల్లి లో ప్రతిష్టాత్మాక ప్రాజెక్టు ఏది.?
- గత ప్రభుత్వాల ఫలాలు కెసిఆర్ అనుభవిస్తున్నారు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది.అప్పుడు వేసిన బీజాలు ఇప్పుడు వృక్షాలు అయ్యాయి,వాటిని చూసి మురిసిపోతున్న
బిఆరెఎస్ పార్టీ.పులిని చూసినక్క వాతలు పెట్టుకున్నట్లురేపు ఓడిపోయే పార్టీ "కారు కూతలు కూస్తుంది".
వైఎస్సార్నేతృత్వంలో ఎన్నో సంక్షేమాలుపురుడు పోసుకున్న విషయం మరిచి పోయిన నేతలకి త్వరలోనే కళ్ళు తెరిపిస్తాం.అంతర్జాతీయ ఎయిర్పోర్ట్, మెట్రో రైలు ప్రాజెక్టులు హైదరాబాద్ కి మనిహారమని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు.గత ప్రభుత్వాలు దివంగత నేత వైఎస్సార్, చంద్రబాబు బాబు నాయుడు హయాంలో వేసిన విత్తనాలు నేడు ఫలాలు రావడంతో బీ ఆర్ ఎస్ పార్టీ, కెసిఆర్ అండ్ టీం అనుభవిస్తున్నారని ఆరోపణలు చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లో దుండగల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రెండు పర్యాయలు ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు స్థానిక ప్రజల కోసం ఎం చేశారుగొప్ప ప్రాజెక్టులు ఏమైనా తీసుకువచ్చారని ప్రశ్నించారు.

### రోడ్లు,డ్రైనేజీ, తాగు నీరు ఇస్తే అభివృద్దా? బండి రమేష్ ప్రశ్న

రోడ్లు డ్రైనేజీ, తాగునీరు అందించడంతోనే అభివృద్ధి అని సీఎం కేసిఆర్ ను ప్రశ్నించారు.హైదరాబాద్ ను డల్లాస్ గా చేస్తానని? మాటలు చెప్పారు.చేశారాని ప్రశ్నించారు? హుస్సేన్ సాగర్ నీళ్లు కొబ్బరి నీళ్లుగా మారుస్తా అన్నారు. రూపాయి నాణెం ట్యాంక్ బండ్ లో వేస్తే అడుగున ఉన్న కాయిన్ కన్పియాలి అన్నారు, ఎక్కడికి పోయినవి ఆ మాటలు.అభివృద్ధి అంటే నిరంతర ప్రక్రియని బండి వివరించారు.కూకట్పల్లి కి ఐకాన్ ప్రాజెక్ట్ వచ్చిందా మినీ ఇండియాగా కూకట్పల్లి కి పేరుంది,
100 పడకల హాస్పిటల్ ఏమైనా తీసుకు వచ్చారా అభివృద్ధి పై చర్చకు సిద్ధం రావాలని సవాలు విసిరారు ప్రభుత్వం అందిస్తున్న దళిత బందులో అవినీతి జరిగిందని, కేవలం హంగులు, అర్బటమే తప్పా మరేమి లేదని ఏద్దేవా చేశారు.ముస్లిం మైనారిటీ లకు 12% రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు.

అమలు చేశారా కూకట్పల్లి నియోజకవర్గంలో శ్రీకాకుళంకు చెందిన జనం నివాసం ఉన్నారు, మంత్రి కే టీ ఆర్ వారికీ ఇచ్చిన హామీ నేరవేర్చారా ప్రజలకు న్యాయం చేశారా ఆ జనాన్ని బీసీ ల్లో చేర్చారా చెరువు కబ్జా చేశారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ఎం జరిగిందో ప్రజలుకు తెలియాల్సి ఉందన్నారు బఫర్ జోన్,ఎఫ్టీఎల్ భూమి ఏమైంది చెప్పాలని నిలదీశారు..

### కాంగ్రెస్ చేయని ప్రాజెక్టులు, పథకాలు ఏమైన ఉన్నాయా?

అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ ఏ పథకం చేయలేదు? ఏ ప్రాజెక్ట్ తీసుకు రాలేదుచేయనిది ఏమైనా ఉందో చెప్పాలని బీ ఆర్ఎస్ నేతలను డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు, వయో వృద్దులకు పెంచన్, రోడ్లు, ఫ్లై ఓవర్లు ,కరెంటు, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీ రియంబెర్స్ మెంట్,పేదలకు రేషన్ కార్డు ఇలా అన్ని సౌకర్యాలు అందించిన ఘనత కాంగ్రెస్ దే అని మరోసారి స్పష్టం చేశారు.

### బీజేపీ హయాంలో అన్ని అమ్మకాలే

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమ్మకం చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేసుందని ధ్వజమెత్తారు. ఎయిర్ ఇండియాను ప్రవేట్ పరం చేశారు.ఎల్ఐసీ ని అమ్మారు. ఐడీఎల్ మూసి వేసి భూములు అమ్మారు.

ఇలా ఒక్కొక్కటి చెప్పుకుంటే చాంతాడంత లిస్ట్ ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నేతలు కూకట్పల్లి ఇంచార్జ్ టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్.సత్యం శ్రీరంగం, కూకుట్పల్లి నియోజకవర్గం టిపిసిసి కార్యదర్శి దండుగుల యాదగిరి, మల్లికార్జున్,119 డివిజన్ కాంటెస్టెటెడ్ నాయకురాలు అమూల్యడివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# పొట్టి శ్రీరాములు విద్యార్థుల ఏక్తా దివస్ ప్రతిజ్ఞ






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)భారత తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఆయన్ను స్మరించుకున్నారు. ఈ మేరకు విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు. సమాజంలో తాము కూడా బాధ్యతాయుతమైన పౌరులుగా కొనసాగుతామని చెప్పారు. సన్మార్గంలో నడుచుకుని దేశానికి, కన్న తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకొస్తామన్నారు. సర్దార్ పటేల్ తన జీవితాంతం దేశ కోసమే బతికారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

### అందుకే ఐక్యతా దివస్ జరుపుకుంటున్నాం : వర్సిటీ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దాదాపుగా 500పై చిలుకు ఉన్న వివిధ సంస్థానాలను భారతదేశంలో కలిసేలా ఆన సైనిక చొరవ తీసుకున్నారని వర్సిటీ పెద్దలు చెప్పారు. హైదరాబాద్ సంస్థానాన్ని కూడా ఆయన వల్లే భారతంలో విలీనమైందని ఈ సందర్భంగా అన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచిన పటేల్ జన్మదినాన్ని భారత ఏక్తా దివస్ గా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగేడ కిషన్ రావు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమతి రత్నశ్రీ , ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి, నోరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి సెటిలర్స్ ఎటువైపు.?

విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్‌కు 20 శాతం ఓట్లు, బీజేపీ, కాంగ్రెస్‌కు 80 శాతం ఓట్లు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు అరెస్ట్ ప్రభావం, ఆయనకు తాజాగా బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఆయన ఇచ్చే పిలుపు మేరకు 30 నుంచి 40 శాతం మంది ఓట్లు వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మరోవైపు బీజేపీ జనసేనతో కలిసి పోటీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో జనసేన, పవన్‌కళ్యాణ్ అభిమానులు బీజేపీకి ఓటు వేసే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా బీజేపీకి 30 శాతంపైగానే సెటిలర్ల ఓట్లు పోలవుతాయని లెక్కలు వేస్తున్నారు. చంద్రబాబు నాయకుడు తెలంగాణ ఎన్నికల్లో రేవంత్‌కు మద్దతు ఇచ్చే అవకాశం ఉన్నందున కాంగ్రెస్‌కు కొంత మేలు జరుగుతుందని అంచనా.

# ఫోన్ ట్యాపింగ్‌కు కేంద్రం ప్రయత్నాలు

ఆరోపించారు. వారి ఐఫోన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా చర్యలు జరిగినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, శశి థరూర్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు రాఘవ్ చద్దా, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తదితరులతో సహా ప్రతిపక్ష భారత కూటమికి చెందిన ఇతర నేతలపై మ్నెయిత్రా ట్వీట్‌లో ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కార్యాలయానికి కూడా యాపిల్ నుంచి హెచ్చరిక సందేశాలు వచ్చాయి.ఎంపీలకు చెందిన ఐఫోన్లను హ్యాకర్లు టార్గెట్ చేస్తున్నట్లు యాపిల్ సంస్థ కొందరికి వార్నింగ్ మెసేజ్‌లను పంపింది.ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తన ఎక్స్ అకౌంట్‌లో ఆ సైబర్ అటాక్ మెసేజ్‌ను షేర్ చేశారు. తన ఫోన్‌ను టార్గెట్ చేస్తున్నారని గత రాత్రి యాపిల్ సంస్థ నోటిఫికేషన్ పంపినట్లు ఆయన తెలిపారు. ఆ మెసేజ్‌కు చెందిన స్క్రీన్ షాట్‌ను ఎంపీ ఓవైసీ తన ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేశారు. యాపిల్ ఫోన్ల తయారీ సంస్థ నుంచి తమకు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు మంగళవారం ఆరుగురు ఎంపీలు ఆరోపించారు. ప్రభుత్వం తన ఫోన్‌ను, మెయిల్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎంపీ మహువా తన ఎక్స్ అకౌంట్‌లో ఆరోపించారు. ఆమె కూడా తన వార్నింగ్ మెసేజ్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. ఈ అంశంలో చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖకు లేఖ రాసినట్లు ఆమె చెప్పారు. ప్రివిలేజ్ కమిటీ ఈ అంశాన్ని చర్చించాలని ఆమె డిమాండ్ చేశారు. స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్స్ తో తమ ఐఫోన్స్ కి రిస్క్ ఉందని ఫోన్లు హ్యాక్ అయ్యాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని యాపిల్ సంస్థే తనతో సహా అనేకమంది ప్రతిపక్ష నేతలకు మెసేజ్ ఇచ్చిందన్నారు రాహుల్ గాంధీ. ప్రెస్ మీట్ పెట్టి ఈ విషయాన్ని చెప్పిన రాహుల్ గాంధీ దీనికి సంబంధించిన తమ దగ్గరున్న ఆధారాలను చూపించారు.

# ఇద్దరిలో కేసీఆర్‌ను ఓడించేదెవరు.?

కామారెడ్డిలో కూడా రేవంత్ రెడ్డి పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఇటీవల స్వయంగా రేవంత్ రెడ్డే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడిస్తామని, అవసరమైతే తానే కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. దీంతో అటు బీజేపీ అటు కాంగ్రెస్ పార్టీలు కేసీఆర్ ను ఓడించేందుకు ఈటెల, రేవంత్ రెడ్డిలను బరిలో దించడం ఖాయంగా కనిపిస్తోంది. మరి బీఆర్ఎస్ అధినేతకు పోటీనిచ్చే సత్తా ఈ ఇద్దరిలో ఉందా అంటే భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత కొన్నాళ్లుగా గజ్వేల్ నియోజక వర్గంలో కేసీఆర్ కు వ్యతిరేక గళం వినిపిస్తోంది. బీఆర్ఎస్ కు చెందిన కొంతమంది కార్యకర్తలు ఇప్పటికే ఈటెలకు మద్దతు తెలిపారు. దీంతో గజ్వేల్ లో కేసీఆర్ కు ఈటెల రాజేందర్ గట్టి పోటీనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక కామారెడ్డి విషయానికి వస్తే కాంగ్రెస్ తరుపున షబ్బీర్ అలీ పోటీ చేస్తారని మొదటి నుంచి వార్తలు వచ్చాయి. కానీ కేసీఆర్ కు పోటీగా రేవంత్ రెడ్డి అయితేనే బెటర్ అని హస్తం పార్టీ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఈటెల, రేవంత్ రెడ్డి ఇద్దరిలో కేసీఆర్ ను ఢీ కొట్టి నిలిచే సత్తా ఎవరికి ఉందో చూడాల్సిందే.

# కాంగ్రెస్‌లో డజను మంది ముఖ్యమంత్రులు

సూర్యాపేట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొంటూ ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇక తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోను, నల్గొండ జిల్లా మిర్యాలగూడ, దేవరకొండ లోనూ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ తీరుపై విరుచుకుపడ్డారు.

హుజూర్ నగర్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని, 90 స్థానాలను తాము గెలుచుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీలో డజను మంది ముఖ్యమంత్రి రేసులో ఉన్నారని గెలిస్తే కొట్టుకోవడం తప్ప చేసేదేమీ లేదంటూ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ ఆగమైందని, కాంగ్రెస్ హయాంలో సాగర్ చివరి భూములకు నీళ్లు కూడా రాలేదని అన్నారు. ఉద్యమ సమయంలో తాము నీళ్ల కోసం కొట్లాటలు, పాదయాత్రలు చేశామని గుర్తుచేశారు. జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రావు లు పట్టుబట్టి దామరచర్ల లో యాదాద్రి పవర్ ప్లాంట్ ను మంజూరు చేయించడం వల్ల స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని అన్నారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తి అనాలోచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారనీ, రైతు బంధు అనవసరం, 3 గంటల విద్యుత్ చాలు అంటూ రైతు వ్యతిరేక విధానాలు చెప్తున్నారని అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు ఏ రోజు నీటి కోసం పోరాడ లేదని పేర్కొని, నాడు కాంగ్రెస్ మంత్రులలో ఒక్క మగాడు లేకుండెనా అంటూ కెసిఆర్ ఫైరయ్యారు. అలాంటివారికి బుద్ధి చెబుతూ ప్రజల మంచికోరే పార్టీలను గెలిపించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం దేవరకొండలో జరిగిన సభ లో పాల్గొన్న సీఎం అక్కడి గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం తమ ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్. గా ఉందని అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు.

# ఆ మాత్రానికే నిజం గెలిచినట్టా?

టీడీపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని, చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చినంత మాత్రాన నిజం గెలిచినట్టా? అని విమర్శించారు. చంద్రబాబు ఏమైనా స్వాతంత్ర సమరయోధుడా? లేక విప్లవకారుడా? అసలిది వేడుకలు చేసుకోవాల్సిన సమయమేనా? అని సజ్జల ప్రశ్నించారు. నాడు అలిపిరి ఘటన జరిగినప్పుడే చంద్రబాబును ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు జైలుకు వెళ్లినా ఎవరూ బాధపడలేదని ఎద్దేవా చేశారు. చికిత్స తర్వాత చంద్రబాబు మళ్లీ జైలుకు వెళ్లాల్సిందేనని వ్యాఖ్యానించారు. చంద్రబాబు జైల్లో ఉన్నా ఒకటే, బయట ఉన్నా ఒకటేనని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉంది కాబట్టే అరెస్ట్ చేశారని వెల్లడించారు.

# కేసీఆర్ ఆరోపణలకు కౌంటర్

నిర్వహించిన పాలమూరు ప్రజా భేరీ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. మనది రాజకీయ అనుబంధం కాదు.. కుటుంబ అనుబంధమని రాహుల్ వ్యాఖ్యానించారు.

కొల్లాపూర్ సభకు తప్పక వస్తానని ప్రియాంక హామీ ఇచ్చారు.. అందుకే టికెట్ల విషయంలో ఢిల్లీలో సీఈసీ భేటీ ఉన్నా సభకు హాజరైనట్లు తెలిపారు. ఓ వైపు సీఎం కేసీఆర్ కుటుంబం మరోవైపు తెలంగాణ సమాజం, నిరుద్యోగులు, మహిళలు ఉన్నారని పేర్కొన్నారు రాహుల్. దొరల తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని రాహుల్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఏడాది కాకుండానే బ్యారేజీలు కూలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో చారిత్రాత్మక సంస్థలను, ప్రాజెక్టులను నెలకొల్పిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రజల సొమ్ము దోపిడీ చేశాయని ఆరోపించారు. ధరణి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భూములను బలవంతంగా లాక్కుంటోందన్నారు రాహుల్. ధరణి పోర్టల్ వల్ల తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే లాభం జరిగిందని.. దాని వల్ల రైతులకు ఎలాంటి లాభం ప్రయోజనం లేదన్నారు రాహుల్.

కేసీఆర్ పాలనలో ప్రభుత్వ సంస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సంపద పూర్తిగా కల్వకుంట్ల కుటుంబానికే పోతున్న విషయం ప్రజలందరూ గమనించాలని రాహుల్ కోరారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో ప్రతిపక్ష నేతలపై దర్యాప్తు సంస్థలు దాడులు చేస్తున్నాయని.. కానీ, తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాత్రం ఎలాంటి దర్యాప్తు జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంపదను ప్రజలకు చేరేలా చూస్తామన్నారు. ఈ సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# 52 రోజుల తర్వాత బయటకు

చేసిన విషయం తెలిసిందే. దీంతో 52 రోజుల తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఆయన ఎక్కడ కావాలంటే అక్కడ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. చంద్రబాబు విడుదల సందర్భంగా పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున జైలుకు చేరుకున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 'జై తెలుగుదేశం.. జై జై చంద్రబాబు' అంటూ కార్యకర్తల పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, టీడీపీ నేతలు పయ్యావుల కేశవ్, చింతమనేని ప్రభాకర్, కంభపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్ధన్ సహా పలువురు చేరుకున్నారు. ఈ సందర్భంగా జైలు బయట ఆంక్షలు విధించడంతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును అచ్చెన్నాయుడు ఖండించారు. అంతకు ముందు కుమారుడు నారా లోకేశ్, బ్రహ్మిణి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. వాళ్లు లోపలి నుంచి వచ్చిన కాసేపటికే చంద్రబాబు విడుదలయ్యారు. రాజమండ్రి నుంచి విజయవాడకు బయలుదేరి మంగళగిరికి రాత్రి 9.30 గంటలకు కాన్వాయ్ చేరుకోంది. కాగా, హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం సీఐడీ దాఖలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ తర్వాత మరిన్ని షరతులు విధించింది. బెయిల్ మంజూరు చేసినప్పుడు విధించిన షరతులతో పాటు మరో ఐదింటిని చేర్చాలని సీఐడీ లంచ్ మోషన్ పిటిషన్‌లో కోరింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు కొన్ని కీలక ఆదేశాలు ఇచ్చింది. నేటి వరకూ చంద్రబాబు ఎలాంటి ర్యాలీలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అలాగే నేటి వరకూ మీడియాతో మాట్లాడొద్దని కూడా ఆదేశాలు వెలువరించింది. దీంతో పాటు రాజకీయ కార్యక్రమాల్లోనూ పాల్గొనకూడదని స్పష్టం చేసింది.

### ఇంతటి అభిమానమా..నా జీవితం ధన్యమైంది

తాను కష్టంలో ఉన్నప్పుడు తనకు మద్దతుగా, సంఘీభావం ప్రకటించిన కార్యకర్తలు, అభిమానులు, రాజకీయ పార్టీలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. పేరు పేరునా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞుడినంటూ చెప్పుకొచ్చారు. ఈ కష్ట సమయంలో తన మీద ప్రజలు చూపించిన అభిమానంతో తన జీవితం ధన్యమైందని చంద్రబాబు తెలిపారు. "నేను కష్టంలో ఉన్నప్పుడు నాకు మీరంతా తోడుగా ఉన్నారు. ఎక్కడికక్కడా నా ఆరోగ్యం బాగుండాలని పూజలు, ప్రార్థనలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు తెలంగాణతో పాటు దేశ, విదేశాల్లోని అన్ని ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా నాకు అండగా ఉన్నారు. నాకోసం ఎక్కడిక్కడా రోడ్డు మీదికొచ్చి సంఘీభావం ప్రకటించారు. మీ అభిమానాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. తాను చేసిన మంచి పనులు, ప్రవేశపెట్టిన విధానాల వల్ల ఏదో రకంగా లబ్ది పొందిన వాళ్లంతా రోడ్డు మీదికొచ్చి సంఘీభావం వ్యక్తం చేశారు. వాళ్లందికీ నా ధన్యవాదాలు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా సంఘీభావం వ్యక్తం చేయటం, నా మీద వారికున్న అభిమానాన్ని చూపించటంతో నా జీవితం ధన్యమైంది." అంటూ చంద్రబాబు చెప్పుకొచ్చారు. 45 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను ఎక్కడా తప్పు చేయలేదని చేయనని చేయబోనంటూ చంద్రబాబు స్పష్టం చేశారు. తన వ్యక్తిత్వం ఏంటో తెలుగు ప్రజలందరికీ తెలుసని చెప్పుకొచ్చారు. అభిమానులే కాదు రాజకీయ పార్టీలు కూడా తనకు సంఘీభావం తెలిజేశాయన్న చంద్రబాబు వాళ్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా జనసేన పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు ధన్యవాదాలు చెప్పారు.

# రూటు మార్చనున్న పతంగి పార్టీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎంఐఎం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ పొలిటికల్ సర్కిల్‌లో మాత్రం గుసగుసలు వినిపిస్తున్నాయి అయితే, మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడకుండా ఉండేందుకే ఎంఐఎం ఇలాంటి వ్యూహరచన చేస్తోందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పైగా ఈసారి కాంగ్రెస్ నుంచి టఫ్ ఫైట్ ఉండొచ్చనే ప్రచారం జరుగుతుండడంతో ఎంఐఎం జాగ్రత్త పడుతోందని, సిట్టింగ్ ఎమ్మెల్యేలను కూడా మారుస్తుందనే వార్తలు గట్టిగా వినిపిస్తోంది.

వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ నలుగురు సిట్టింగులను మారుస్తోందనే వార్త బయటిచ్చే సరికి ప్రజల్లో ఆసక్తి పెరిగింది. సహజంగా ఎంఐఎం పార్టీ నుంచి ఈ వార్త ఉహించనిదే. అయితే పాతబస్తీ ప్రజలు ఎంఐఎం పార్టీపై అసంతృప్తితో ఉన్నారా అనే అనుమానాలకు బలం చేకూర్చుతుంది. అందుకే, సిట్టింగులను మారుస్తున్నారు అనే వార్త బయటికొచ్చే సరికి పాతబస్తీలోని వారికే కాదు టికెట్ పక్కా అనుకున్న వారిలోను గుబులు పుడుతోంది. టికెట్ వస్తుందా రాదా అనే విషయంలో నరాలు తెగే ఉత్కంఠగా మారింది. కాకపోతే, పార్టీలో ఏం జరిగినా, ఏ నిర్ణయం తీసుకున్నా అది ఓవైసీ బ్రదర్స్ నోటి నుంచి రావాల్సిందే. వాళ్ల నుంచి బయటకు వచ్చిన వార్తలే నిజం. మిగిలినవన్నీ ఊహాగానాలే. కాకపోతే, సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తారనే ప్రచారం జరుగుతున్న నాలుగు స్థానాల్లో కొంత కథ జరిగిందన్నది మాత్రం నిజమేముందుగా చార్మినార్ నియోజకవర్గం గురించి మాట్లాడుకోవాలి. చార్మినార్ సిట్టింగ్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ పార్టీలో చాలా సీనియర్. ఈసారి ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారంటు ముంతాజ్ గురించి సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇకపై ఆయన కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తు, ఫ్యామిలీతో ఉండాలనుకుంటున్నారని ఓ ట్రోలింగ్ జరుగుతోంది. పైగా చార్మినార్ పరిధిలో ఎమ్మెల్యే ముంతాజ్‌పై అవినీతి ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయి. ముంతాజ్ ఫ్యామిలీకి సంబంధించిన వాళ్లే అవినీతి చేస్తున్నారనేది సోషల్ మీడియాలో నడుస్తున్న ట్రోలింగ్. గతంలో యాకత్‌పురా ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు కూడా ముంతాజ్ అహ్మద్ ఖాన్‌పై వ్యతిరేకత బాగా ఉండేది. అందుకే, యాకత్‌పురా నుంచి చార్మినార్ నియోజకవర్గానికి ముంతాజ్‌ను మార్చారని చెబుతుంటారు. ఇక్కడా అవే ఆరోపణలు రావడంతో అక్బరుద్దీన్ ఓవైసీనే స్వయంగా వెళ్లి మాట్లాడారు.

ఈసారి చార్మినార్ బరి నుంచి తప్పుకుంటే కొత్తవారికి టికెట్ ఇస్తామని చెప్పినట్టుగా తెలుస్తోంది. అయితే, తాను పోటీ నుంచి తప్పుకుంటాను గానీ ఆ టికెట్ ఏదో తమ ఫ్యామిలీకే ఇవ్వాలంటు పట్టుబడుతున్నారట ముంతాజ్. దీనికి పార్టీ అంగీకరించడం లేదని తెలుస్తోంది. అయితే, ముంతాజ్‌పై మిగిలిన పార్టీలు ఫోకస్ పెట్టాయి.పార్టీ నుంచి బయటకు వస్తే చేర్చుకోడానికి రెడీగా ఉన్నాయి. అందుకే, కాంగ్రెస్ కూడా రెండు లిస్టుల్లోను చార్మినార్ అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే, కాంగ్రెస్ పార్టీ అలీ మస్కతీకి చార్మినార్ టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. మస్కతి డెయిరీ పేరుతో పాలవ్యాపారం చేస్తున్న ఈయనను కాంగ్రెస్ ఈమధ్యే పార్టీలో చేర్చుకుంది మస్కతి తండ్రి గతంలో ఎమ్మెల్సీగా కూడా చేశారు. అయితే, చార్మినార్ నుంచి దాదాపుగా పోటీ చేయడం ఖాయం అనుకున్న సమయంలో మస్కతీ సైలెంట్ అయ్యారనే టాక్ వినిపిస్తోంది. ఎందుకు సైలెంట్ అయ్యారనేది పాతబస్తీ వారికి కూడా తెలుసనే చర్చ జరుగుతోంది. కాకపోతే, ఎంఐఎంపై విమర్శలు మాత్రం ఆపడం లేదు. మస్కతీ ఎన్నికల్లో పోటీ చేస్తారనడానికి ఇదొక్కటే ఆధారంగా కనిపిస్తోంది. ఓల్డ్ సిటీలో అభివృద్ధి జరగలేదని, ఎంఐఎంలో ఓవైసీ ఫ్యామిలీనే లాభపడిందని కామెంట్ చేస్తున్నారు.చార్మినార్ నియోజకవర్గంపై కొంత కన్ఫ్యూజన్ క్రియేట్ అవడంతో ఆ టికెట్‌ను అక్బరుద్దీన్ ఫ్యామిలీకే ఇస్తే సరిపోతుంది కదా అనే చర్చ కొత్తగా జరుగుతోంది.

అంటే అక్బరుద్దీన్ వారసుడిని చార్మినార్ నుంచి బరిలో దింపాలనేది పార్టీలోని కొందరి అభిప్రాయం. అదే జరిగితే ఇక పార్టీలో ఎలాంటి అసంతృప్తి ఉండదని చెబుతున్నారు. కాని, గతంలో అక్బరుద్దీన్ ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారు. తమ ఫ్యామిలీ నుంచి రాజకీయాల్లోకి ఎవరు రారు అంటు ప్రకటించారు. మరి మారిన పరిస్థితుల్లో రాజకీయ వారసున్ని దింపుతారా లేదా అనేది చూడాలి. పైగా వ్యక్తులు ముఖ్యం కాదు పార్టీనే ముఖ్యం అంటు ఈమధ్య అక్బరుద్దీన్ కామెంట్ చేశారు. ఇందులోని అంతరార్థాన్ని వెతుకుతున్నారు పార్టీ ముఖ్యులు. ఇక యాకత్‌పురా సిట్టింగ్ ఎమ్మెల్యేను కూడా మార్చే ఆలోచనలో ఉంది ఎంఐఎం. యాకత్‌పురా సిట్టింగ్ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రిని ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో రాజకీయాలకు దూరంగా ఉంటు, ఆరోగ్యం చూసుకుంటే మంచిదేమోనని ఎంఐఎం ఓ రిక్వెస్ట్ చేసింది. దీనికి అహ్మద్ పాషా ఖాద్రి సరేనన్నారు. అందుకే, యాకత్‌పురా సిట్టింగ్ ఎమ్మెల్యేను మారుస్తున్నారు తప్ప ఎంఐఎంపై వ్యతిరేకత కారణం కాదని ఆ పార్టీ వివరణ ఇస్తోంది.

నాంపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మీరాజ్ చాలా సుదీర్ఘ కాలంగా ఎంఐఎం పార్టీకి సేవలు అందిస్తున్నారు. అయితే, ఈసారి నాంపల్లి నుంచి కాకుండా మరో స్థానం నుంచి పోటీ చేయాలనే ప్రపోజల్ వెళ్లినట్టు తెలుస్తోంది. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ ఎక్కువగా ఉండొచ్చనే అంచనాలే దీనికి కారణం. దీంతో నాంపల్లిలో పార్టీపై వ్యతిరేకతను తగ్గించడానికి సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే, జాఫర్ హుస్సేన్ మాత్రం నాంపల్లి సీటుపైనే పట్టుపడుతున్నారని తెలుస్తోంది. దీంతో నాంపల్లి సిట్టింగ్ సీటు మార్పుపై ఎంఐఎం ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు.

ఈసారి పాతబస్తీలో ఎంఐఎంకు చెక్ పడడం ఖాయం అంటోంది కాంగ్రెస్ పార్టీ. తమ పార్టీ ఇచ్చే పోటీతోనే ఎంఐఎం సిట్టింగ్‌లను మారుస్తోందంటోంది.బహదూర్‌పురా సిట్టింగ్ ఎమ్మెల్యే మౌజం ఖాన్ విషయంలోను ఇదే రకమైన టాక్ వినిపిస్తోంది. సుదీర్ఘ కాలంగా పార్టీకి సేవలు అందిస్తున్న మౌజం ఖాన్‌కు ఇక విశ్రాంతి ఇవ్వాలనేది ఎంఐఎం ఆలోచనగా కనిపిస్తోంది. ఈసారి యువతకు అవకాశం ఇద్దామనే ఆలోచన చేస్తున్నట్టు కనిపిస్తోంది. కాని, ఈసారి కూడా తనకే టికెట్ కావాలంటున్నారు మౌజం ఖాన్. దీంతో బహదూర్ పురా టికెట్‌పై కూడా ఎంఐఎం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు మొత్తానికి చార్మినార్, యాకత్‌పురా, బహదూర్‌పురా, నాంపల్లిలో ఎంఐఎం తరపున ఏ అభ్యర్థి ప్రచారం చేయడం లేదు. అభ్యర్థులను ప్రకటించకపోవడమే ఇందుకు కారణం. వార్తల్లో వినిపిస్తున్నట్టుగా నిజంగానే సిట్టింగులను మార్చి కొత్తవారికి అవకాశం ఇస్తారా అనేది చూడాలి.

# నామినేషన్లు ప్రారంభమయ్యాకే మూడో జాబితా

కమలం నేతల ఆందోళన నిరసన రూపం దాల్చింది. దీంతో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి పెరిగింది.

### కొన్ని చోట్ల బలమైన అభ్యర్థుల పోటీ

సికింద్రాబాద్ పార్లమెంటరీ సెగ్మెంట్ పరిధిలోని నియోజకవర్గాల టికెట్ల కేటాయింపు స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డికి పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఖైరతాబాద్ స్థానాన్ని చింతల రామచంద్రారెడ్డికి కేటాయించారు. ఒక్కో సెగ్మెంట్ నుంచి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. మెజార్టీ సీట్లు తమకే ఇవ్వాలని బీసీ నేతలు పట్టుబట్టుతున్నారు. కిషన్ రెడ్డి అసెంబ్లీకి పోటీ చేయడం లేదు. దీంతో ఓ కొత్త అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. సీటు కోసం హైదరాబాద్ బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి పోటీ పడుతున్నారు. గోషామహల్‌లో చాన్స్ ఇవ్వకపోవడంతో జూబ్లీ హిల్స్, ముషీరాబాద్, నాంపల్లిల్లో ఏదో ఒక స్థానాన్ని తనకు కేటాయించాలని విక్రం గౌడ్ కోరుతున్నారు.

### జనసేనకు కేటాయిచే సీట్ల వల్ల మరికొన్ని సమస్యలు

జనసేనతో పొత్తులు పెట్టుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. దీంతో జనసేన అధినేత పవన్ తో రెండు సార్లు చర్చలు జరిపారు. ఎన్నిసీట్లు కేటాయిస్తారు ఏ ఏ సీట్లు అన్నదానిపై స్పష్టత లేదు. జనసేన పార్టీకి సెటిలర్ల మద్దతు ఉంటుందన్న ఉద్దేశంతో కూకట్ పల్లి, శేరిలింగంపల్లి స్థానాలను ఎట్టిపరిస్థిలో జనసేనకు ఇవ్వొద్దంటూ ఆందోళనలు మిన్నంటాయి. నాంపల్లి బీజేపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. శేరిలింగంపల్లి టికెట్ ను రవి యాదవ్ కే ఇవ్వాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పట్టబట్టుతున్నారు. రవియాదవ్ అభ్యర్థిత్వానికి నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కూడా మద్దతు పలుకున్నట్టు సమాచారం. మెదక్ జిల్లా నర్సాపూర్ టికెట్ ను మార్చాలని గోపికి కేటాయించాలని కార్యకర్తలు పార్టీ ఆఫీసు వద్ద ఆందోళనకు దిగారు. మురళీయాదవ్ భూకబ్జాదారుడని వారు ఆరోపించారు. వేములవాడ టికెట్ బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి తొలనొప్పిగా మారింది. కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ ఈ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈటలతో పాటు బీజేపీలో చేరిన ఆమె తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తాను పార్టీలో చేరిందే వేములవాడ టికెట్ కోసమని ఉమ చెబుతున్నారు. ఇదే సీటుపై మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు గురి పెట్టారు.

### పోటీ చేయడానికి కొంత మంది సీనియర్ల వెనుకంజ

ఓ వైపు పోటీ చేయడానికి కొంత మంది పోటీ పడుతూంటే.. కొంత మంది సీనియర్లు మాత్రం టిక్కెట్ ఇస్తామన్నా వద్దంటున్నారు. మల్కాజ్ గిరి నుంచి పోటీ చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును పార్టీ అధినాయకత్వం కోరుతోంది. కానీ ఆయన పోటీకి విముఖత వ్యక్తం చేస్తున్నారు. 2018లో ఇక్కడి నుంచి ఆయన పోటీ చేయగా 40,451 ఓట్లు వచ్చాయి. రాంచందర్ రావు సెకండ్ ప్లేస్ లో నిలిచారు. ఇక్కడి నుంచి ఆయనను బరిలోకి దింపితే విజయం సునాయసమని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నా.. పోటీకి రాంచందర్ రావు సిద్ధంగా లేరని సమాచారం. మరికొంత మంది సీనియర్ల వెనుకంజ వేస్తున్నారు. దీంతో వారిని ఒప్పించడానికి ఓ వైపు ప్రయత్నించాల్సి వస్తోంది.

### నామినేషన్లు ప్రారంభమైన తర్వాత కూడా కసరత్తు తప్పదు

తెలంగాణ ఎన్నికలకు సంబంధించి మూడో తేదీన నోటిఫికేషన్ వస్తుంది. ఆ రోజు నుంచే నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల దాఖలు గడువు పదో తేదీ వరకూ ఉంటుంది. ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే చివరి రోజూ వరకూ కొన్ని సీట్లలో బీజేపీ అగ్రనేతలు హైరానా పడక తప్పదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# నాయకుడికోసం.. బారికేడ్లు తోసేసి..

**రాజమండ్రి** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 53 రోజులుగా ఆయన రిమాండ్ లో ఉన్నారు. ఇవాళ చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నాలుగు వారాల అనంతరం తిరిగి నవంబరు 28న సాయంత్రం 5 గంటల్లోపు సరెండర్ అవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, జైలులో లాంఛనాలన్నీ ముగించుకున్న చంద్రబాబు ప్రధాన ద్వారం నుంచి వెలుపలికి వచ్చారు. చంద్రబాబు కోసం జైలు బ్యారికేడ్లను కూడా తోసుకుని వేలాదిమంది టీడీపీ కార్యకర్తలు, అభిమానులు రావడంతో అక్కడంతా కోలాహలం నెలకొంది. చంద్రబాబును చూడగానే టీడీపీ శ్రేణుల్లో భావోద్వేగాలు మిన్నంటాయి. జై చంద్రబాబు నినాదాలతో జైలు పరిసరాలు మార్మోగిపోయాయి.చంద్రబాబు జైలు నుంచి బయటికి వచ్చిన అనంతరం మద్దతుదారులకు, పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. అచ్చెన్నాయుడు, తదితర ముఖ్యనేతలతో మాట్లాడారు. జైలు నుంచి వెలుపలికి వచ్చిన చంద్రబాబును చూడగానే టీడీపీ నేతల్లో ఆనందం పొంగిపొర్లింది. ఆయనను ఆత్మీయ ఆలింగనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు

# ఓటరు చైతన్య సాంస్కృతిక బృందం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఓటరు ప్రచార రథంతో మరియు అక్కన్నపేట గ్రామంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య సామస్కృతిక బృందం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓటర్లు డబ్బుకు మధ్యానికి బానిసలు కాకుండా ఓటు హక్కు విలువను తెలుసుకుని ఓటును ప్రతి ఓటరు సద్వినియోగ పరచుకొని ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్ ఎల్లయ్య,కోఆర్డినేటర్ రామారావు,సిద్ధులు తుమ్మల ఎల్లయ్య,శేఖర్ టేక్మాల్ విజయలక్ష్మి,మాధవి,దేవదాస్,కృష్ణ మున్సిపల్ శ్రీనివాస్,కాలేరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హర్రర్ థ్రిల్లర్ 'హి' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి హరీష్ రావు !!!

డబ్ల్యూఎంబి పిక్చర్స్ బ్యానర్ పై సుస్మ సుందర్ నిర్మాతగా శ్రీనివాస్ ఎం దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'హి (హంట్స్ ఎవరిఒన్) హారర్ తో పాటు థ్రిల్లింగ్ ఎలెమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి.

అలాగే ఆడియన్స్ సస్పెన్స్ అయ్యే ఎపిసోడ్స్ ఈ మూవీలో ప్రేత్యేకం. బిగ్ బాస్ ఫేమ్ సంజన అన్నే ప్రధాన పాత్రలో అర్జున్ ఆర్య, రాగినమ్మ, శివ, రసూల్, సంజయ్ ముఖ్య పాత్రల్లో రూపొందుతున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ ను మంత్రి హరీష్ రావు గారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... " కొత్త కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'హి' చిత్రం అందరికి నచ్చాలని, ఈ సినిమాతో చిత్రంలో పనిచేసిన నటీనటులకు సాంకేతిక నిపుణులకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎంపి ప్రభాకర్ రెడ్డి కోలుకోవాలని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మెదక్** మెదక్ జిల్లా రామయంపేట పట్టణంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని స్థానిక మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు. నిన్నటి రోజు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నంను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖండించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరలో ఆయన కోలుకోవాలని పట్టణంలోని మహంకాళి దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత దారుణ హత్య

### – భర్తే నిందితుడు

**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ (మ) పెనుగొండ పెద్దింట్లమ్మ అడ్డపుంతలో వివాహిత పీక కోసి దారుణంగా హత్య చేసారు. మృతురాలు పితాని నందిని నాలుగేళ్లముందు చివటం రామ్ ప్రసాద్ ను ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరి కులాలు వేరువేరు. దంపతులకు 18 నెలల బాబు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. భార్యను భర్తే హతమార్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రామ్ ప్రసాద్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

# గులాబీ గూటికి కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగుల తిరుపతి

**ప్రగతి భవన్లో కేటీఆర్ సమక్షంలో తీర్థం పుచ్చుకున్న తిరుపతి**

**బీజేపీని వీడిన బోయిన్ పల్లి కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి**

**బండి సంజయ్ తొలగించడంతో మనస్తాపం**

**సొంత గూటికి చేరిన ఉద్యమకారుడు**

**బోయిన్ పల్లిలో వార్ వన్ సైడా.?**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకుట్పల్లి నియోజకవర్గంలోరోజుకో డివిజన్ లో బిఆరెఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో అల్లాపూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఆయనమాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ కు ప్రజా సంక్షేమ పథకాలు అందుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారు.ఇలాంటి పార్టీలను బొందపెట్టాలి,తప్ప ఓటు వేసి అధికారం కట్టపెడుతే ప్రజలకి కన్నీళ్లె అంటున్నారు.గతంలో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్, రాజీవ్,గాంధీ నగర్ ప్రస్తుతం ఏ స్థాయిలో అభివృద్ధి చేశామోఅందరికీ తెలిసిందే.అప్పుడుస్థానికంగా మౌళిక సమస్యలుప్రజల్ని పట్టి పీడించేవి.రోడ్లు, కరెంట్, మంచినీటి సరఫరా విషయంలో స్థానికులు యుద్దాలే చేసేవారన్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రతి పేదవాని జీవితంలో వెలుగులు విరజిమ్మడంతో పాటు చిరుమందహాసం వారి పేదల మీద చిగురిస్తుందన్నారు.అంతేకాకుండా గల్లీ గల్లీకి సీసీ రోడ్లు, ఇండోర్ స్టేడియాలు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇలా చాంతాడంత లిస్టు లో ప్రజలకి సేవ చేశామని,ఇంత అభివృద్ధి చేసిన మాకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

**కూకట్పల్లి లో బిజెపికి షాక్..**

కూకట్పల్లి నియోజకవర్గం బోయిని పల్లి డివిజన్ లో రాజకీయాలు తారుమారు అయ్యాయి.ఉద్యమ నాయకుడు బీజేపీ నేత ఏనుగుల తిరుపతి గులాబీ గూటికి చేరారు. ఇన్నాళు బీజేపీ కోసం పనిచేసిన ఆయన ఉద్యమ నేత సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల అభివృద్ధికి ఎంతగానో మార్పులు తీసుకుని వచ్చాయని తిరుపతి తెలిపారు.ఇన్నాళ్లు పరాయి ఇంట్లో ఉన్నా కానీ తాజాగా సొంత గూటికి చేరానని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్,స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు నేతృత్వంలో పనిచేస్తాని స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తో కలిసి ముందుకు సాగుతాని వివరించారు.అలాగే డివిజన్ బిఆరెఎస్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్,మక్కల నర్సింగ్ రావు తో ముందుకు సాగుతానన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బండి సంజయ్ ని తొలగించడంతో తెలంగాణ రాష్ట్ర బిజెపి అట్టడుగు స్థాయి కి దిగజారిందన్నారు.భాజపాక్యాడర్ అసంతృప్తిలో ఉందని తెలిపిన ఆయన పార్టీ వీడేందుకు కారణం అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినా తర్వాత రాష్ట్ర స్థాయిలో సినియర్ నాయకుల్లో కొంత దూరంపెరిగిందన్నారు.మరోవైపు కూకట్పల్లి లో బీజేపీ అభ్యర్థి కరారు చేయకపోవడంతో అసంతృప్తి తారాస్థాయికి చేరిందన్నారు.రాజకీయాల్లో సైరయిన సమయంలో యుద్ధం చేయాలి కానీ బీజేపీలో ఆ పరిస్థితి లేదన్నారు.ప్రజలకు చేరువై మరింత సేవ చేసేందుకు అధికార బీ ఆర్ ఎస్ లో చేరుతున్నా అని వివరణ ఇచ్చారు. బోయిన్ పల్లి డివిజన్ లో బీఆర్ ఎస్ కు మద్దతుగా గడపగడప తిరుగుతూ ప్రచారం ముమ్మరం చేస్తామన్నారు. ఇన్నాళ్లు రాజకీయ శత్రువులుగా ఉన్నా తిరుపతి, ముద్దం ఇప్పుడు ఏకం కావడంతో పార్టీకి తిరుగులేదని నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్ రావు,గుండాల జగదీష్ బాబు,రమేష్, అరుణ్, లోకేష్, కుమార్, మనీష్, హర్ష సింగ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిక్కీ బలిసిన కోడి, చికెన్ షాప్ ముందుకొచ్చి తొడకొట్టినట్టు

## - కేటీఆర్ సెటైర్లు



కామారెడ్డి (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తుండటం సర్వసాధారణం. కాగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మంత్రి కేటీఆర్ మధ్య ఈ మాటలు యుద్ధం జోరుగా నడుస్తోంది. అటు ట్విట్టర్‌తో పాటు ఇటు బహిరంగ సభల్లోనూ ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. అయితే కామారెడ్డిలో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ మీద మంత్రి కేటీఆర్ సినిమా డైలాగులతో సైటర్లు వదిలారు. సీఎం కేసీఆర్ ఈసారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో పోటీ చేస్తుండగా ప్రతిపక్షాలు కూడా బలమైన నేతలను బరిలోకి దిగి సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్న సంగతి తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ తరపున కామారెడ్డి బరిలో రేవంత్ రెడ్డి దిగేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైరికల్ డైలాగులు వేశారు. అయితే ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షతో పాటు నియోజకవర్గ మేలు కోసమే సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక కేసీఆర్‌కు పోటీ ఇవ్వాలని కామారెడ్డి బరిలో దిగేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారని తెలిపిన కేటీఆర్ తమ సత్తా ఏంటో చూపించాలని కామారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. డిక్కీ బలిసిన కోడి చికెన్ షాపు ముందుకొచ్చి తొడగొట్టింది అన్నట్టు రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్ మీద పోటీ చేసేందుకు వస్తున్నా అంటున్నాడని కేటీఆర్ సినిమా డైలాగు వదిలారు. ఎంత మంది వచ్చినా ఏం చేసినా బీఆర్ఎస్‌ను గెలిపించడం కామారెడ్డి ప్రజలకు కొత్త కాదని కేటీఆర్ వివరించారు. అలాంటి కామారెడ్డి నియోజకవర్గానికి వచ్చి తానేదో చేస్తా అంటూ రేవంత్ రెడ్డి వస్తున్నా అంటున్నారన్నారు. కామారెడ్డి అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్ల మీద సంపూర్ణ నమ్మకం ఉందని కేసీఆర్‌కు పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చి గెలిపిస్తారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. నవంబర్ 9న సీఎం కేసీఆర్ కామారెడ్డిలో నామినేషన్ వేయనున్నారని ఆరోజు కామారెడ్డి మొత్తం కదిలి రావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ కు కాంగ్రెస్ బ్రేక్.?

- **క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ కు అనుకూలంగా లేదా**
- **ఆరు గ్యారంటీలతో ప్రజల్లోకు దూసుకుపోతున్న కాంగ్రెస్**
- **ఓటర్లను ఆకర్శిస్తున్న కాంగ్రెస్ హామీలు**
- **ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉక్కుపాధంతో అణచివేత**
- **ప్రభుత్వంపై ఉద్యోగుల వ్యతిరేఖతకు కాంగ్రెస్ కలిస్తే బీఆర్ఎస్ కు పరాభవం**
- **క్షేత్రస్థాయిలో పెరుకు పోతున్న వ్యతిరేఖతపై కేసీఆర్ ఎలా స్పందించనున్నారు.**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలన్న బీఆర్ఎస్ ఆశలపై కాంగ్రెస్ నీళ్లు జల్లుతోంది. ఇతర పార్టీల కంటే ముందుగానే కేసీఆర్ తమ అభ్యర్థుల జాబితా ప్రకటించినా, పరిస్థితి అంత సానుకూలంగా లేదనే అభిప్రాయం పార్టీలో సర్వత్రా వినిపిస్తోంది. ఆరు హామీలతో దూకుడు పెంచిన కాంగ్రెస్ తీరు బీఅర్ఎస్ వాళ్లను భయపెడుతోంది. రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన హామీలు ఎన్నికలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇలాంటి హామీలతోనే కర్నాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వెంటనే వాటి అమలుపైనే దృష్టి పెట్టింది. 200 యూనిట్ల లోపు వాడకానికి ఉచిత కరెంట్, మహిళలకు ప్రతినెలా రెండు వేల రూపాయల నగదు బదిలీ, ఉచిత బస్సు ప్రయాణం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్నెళ్ల లోగానే అమలు చేసింది. ఇక తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే తమ హామీలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ నేతలు హామీ ఇస్తున్నారు. అర్హులైన మహిళలకు ప్రతి నెలా 2500 రూపాయల నగదు బదిలీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పదిహేను వేల రూపాయల రైతు భరోసా, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి 250 గజాల ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయల నగదు, రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ వంటి హామీలన్నీ ఇప్పటికే జనంలోకి వెళ్లిపోయాయి. అర్హులైన మహిళలకు పది గ్రాముల బంగారం వంటివి కూడా ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీగా ప్రభుత్వ వ్యతిరేకత సహజంగానే ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులు బీఅర్ఎస్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారు. మూడేళ్ల కిందట ఆర్టీసీ కార్మికుల సమ్మెను కేసీఆర్ ఉక్కుపాదంతో అణచివేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఇటీవల ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భృతిపై కూడా వాళ్లు పెదవి విరుస్తున్నారు. నిరుద్యోగుల్లో కూడా అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన అవకతవకలపై వాళ్లు ఆగ్రహంతో ఉన్నారు.ఈ వ్యతిరేకతకు కాంగ్రెస్ హామీలు జతగూడితే బీఆర్ఎస్ కు ఇబ్బందులు తప్పకపోవచ్చు. బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీయార్ మాత్రం కాంగ్రెస్ హామీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. కర్నాటకలో ఉచిత కరెంట్, అక్కడి విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తోందని, జనం ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి కుర్చీ కోసం నాయకులంతా తన్నుకుంటారని, తెలంగాణలో సుస్థిరత కరువవుతుందని కేటీఆర్ హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపి అధికారంలోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉండటంతో, ఓట్ల చీలిక పెద్దగా ఉండకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది కూడా బీఆర్ఎస్ కు ఇబ్బంది పెట్టే అంశమే. మరి ఈ వ్యతిరేక పరిస్థితులను రాబోయే రోజుల్లో ఎలా అధిగమిస్తారో వేచిచూడాల్సిందే.

# ఆ గుర్తులు తలచుకుంటే అభ్యర్థులకు చెమటలే

- **బీఆర్ఎస్ కు శాఫంగా మారిన కారును పోలిన గుర్తులు**
- **గతంలో బీఆర్ఎస్ కొంప ముంచిన కారును పోలిన గుర్తులు**
- **కారును పోలిన గుర్తులు కెటాయించ వద్దని కోరిన బీఆర్ఎస్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురు.**
- **కొన్ని రోజులలో జరగనున్న ఎన్నికలో కారును పోలిన గుర్తులు మళ్లీ గులాభి పార్టీకి చేటు చేసేనా**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తును పోలిన గుర్తులను తొలగించటంతో పాటు వాటిని మరెవరికీ కేటాయించొద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయటం, దాన్ని కోర్టు కొట్టిపారేయటం కూడా జరిగిపోయింది. అయితే నిజానికి ఈ గుర్తుల బెంగ కేవలం గులాబీ పార్టీకే కాదు విజయావకాశాలున్న ప్రతి అభ్యర్థిని బెంబేలెత్తిస్తోంది. గత ఎన్నికల్లో ఆయా గుర్తులు సాధించిన ఓట్ల గణాంకాలను తెలుసుకోవాల్సిందే. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్‌లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వేముల వీరేశం 8,259 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే ఇక్కడ ట్రక్ గుర్తుపై పోటీ చేసిన దుబ్బా రవికుమార్‌కు 10,383 ఓట్లు వచ్చాయి. ఇది విజేత సాధించిన మెజారిటీ కంటే ఎక్కువ.తాండూరు సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి చేతిలో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం మహేందర్ రెడ్డి 2,589 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక్కడ ట్రక్ గుర్తు అభ్యర్థికి 2,608 ఓట్లు, రోడ్డు రోలర్ గుర్తుతో పోటీ చేసిన అభ్యర్థికి 639 ఓట్లు వచ్చాయి. ఈ రెండు గుర్తుల ఓట్లు కలిపితే విజేత మెజారిటీ కంటే ఎక్కువ. అంతేకాదు, తాండూరులో ట్రక్ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థి పేరు కూడా పి.మహేందర్ రెడ్డి కావడం, పేరు, గుర్తులో పోలిక ఉండడం వల్లే తమ అభ్యర్థికి రావాల్సిన ఓట్లను నష్టపోయామన్నది బీఆర్ఎస్ నేతల వాదన. ధర్మపురి(ఎస్సీ) సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీద కేవలం 441 ఓట్ల తేడాతో గెలిచారు. ఈ నియోజకవర్గంలో ట్రక్ గుర్తు అభ్యర్థికి 13,114 ఓట్లు (పోలైనవాటిలో 7.91 శాతం) వచ్చాయి. అంబర్‌పేటలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్ 1,016 ఓట్ల స్వల్ప తేడాతో గెలిచారు. ఇక్కడ ట్రక్ గుర్తు అభ్యర్థికి 1,052 ఓట్లు వచ్చాయి. ఇక కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ 1,556 ఓట్లతో గెలిచారు. ఇక్కడ ట్రక్ గుర్తు అభ్యర్థి 5,240 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

తుంగతుర్తిలో బీఆర్ఎస్ నేత గాదరి కిశోర్ 1,867 ఓట్ల స్వల్ప తేడాతో గెలిచారు. ఇక్కడ ట్రక్ గుర్తు అభ్యర్థికి 3,729 ఓట్లు వచ్చాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌పై 2,589 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. అయితే ఇక్కడ ట్రక్ గుర్తు అభ్యర్థి రామచందర్‌కు 4,140 ఓట్లు వచ్చాయి. ఇది విజేత జగ్గారెడ్డి సాధించిన ఆధిక్యం కంటే ఎక్కువ. అలాగే బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తంచేస్తున్న టీవీ గుర్తుతో ఇక్కడ పోటీచేసిన అభ్యర్థికి ఇక్కడ 738 ఓట్లు వచ్చాయి.

మొత్తంగా 2018 ఎన్నికల్లో మొత్తం119 స్థానాలకు గాను 58 సీట్లలో ట్రక్ గుర్తున్న అభ్యర్థులు బరిలో దిగగా, వాటిలో 21 సీట్లలో మూడో స్థానంలో, 22 చోట్ల నాలుగో స్థానంలో ట్రక్ గుర్తుమీద పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థులు రేసులో నిలిచారు. ఈ ఎన్నికల్లో ట్రక్ గుర్తు అత్యధికంగా మానకొండూర్‌లో 13,610 ఓట్లు సాధించింది. ఓట్ల శాతం పరంగా చూస్తే బెల్లంపల్లిలో అత్యధికంగా 8.38 శాతం ఓట్లు సాధించగా, బెల్లంపల్లి, కామారెడ్డి, ధర్మపురి, నకిరేకల్, జనగాంలలో ట్రక్ గుర్తుకు10 వేల కంటే ఎక్కువ ఓట్లు పొందారు. అలాగే దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి రఘునందనరావు 1,079 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థిపై గెలిచారు. ఇక్కడ చపాతీ రోలర్ గుర్తుకు 3,510, కెమెరా గుర్తుకు 1,978, ఓడ గుర్తుకు 1,005, రోడ్ రోలర్ గుర్తు అభ్యర్థికి 544, టెలివిజన్ గుర్తు అభ్యర్థికి 354 ఓట్లు వచ్చాయి. ఈ కోవలోనే మునుగోడు ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి10,339 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇక్కడ కూడా చపాతీ రోలర్‌కు 2,407, రోడ్ రోలర్‌కు 1,874 ఓట్లు, టీవీ గుర్తుకు 511, కెమేరా గుర్తు అభ్యర్థికి 502 ఓట్లు వచ్చాయి. 2014 అసెంబ్లీ ఎన్నికలలోను ఈ గుర్తులు కొందరు అభ్యర్థుల కొంపముంచాయి. ఆ ఎన్నికల్లో చేవెళ్లలో టీఆర్ఎస్ 781 ఓట్ల తేడాతో ఓడిపోయింది. అక్కడ ఆటో రిక్షా గుర్తుకు 3,719 ఓట్లువచ్చాయి. ఇదే ఎన్నికల్లో జహీరాబాద్‌లో బీఆర్ఎస్ 842 ఓట్ల వ్యత్యాసంతో ఓటమి పాలవగా, అక్కడ ఆటో రిక్షా గుర్తుకు 1,767 ఓట్లు వచ్చాయి. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో 5,219 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అక్కడ రోడ్ రోలర్ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థికి 27,973 ఓట్లు వచ్చాయి. మరి ఈసారి ఈ గుర్తులు ఎంత మంది కొంప ముంచనున్నాయో వేచిచూడాల్సిందే

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలను చుట్టు ముట్టిన 'టికెట్' చిచ్చు

- **ఎన్నికలు ప్రధాన పార్టీల్లో సెగలు పుట్టిస్తున్నా ఎన్నికలు**
- **ఎన్నికల తేది సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల్లో టెన్షన్ పుట్టిస్తున్న అభ్యర్థుల ప్రకటన.**
- **పొత్తుల పేరుతో కూకట్ పల్లి ని జనసేనకు కేటాయించ వద్దు**
- **కాంగ్రెస్ లో చల్లారని టికెట్ల మంటలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల షెడ్యూల్ రాకముందే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్, బీజేపీలు రెండు జాబితాలు విడుదల చేశాయి. మరో జాబితా విడుదల చేయాల్సి ఉంది. అయితే, టికెట్ల వ్యవహారం కాంగ్రెస్‌లోనే కాదు బీజేపీలోను చిచ్చు రేపుతోంది. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే బీజేపీలోను టికెట్ల కేటాయింపు ఆందోళనలకు దారితీసింది. నర్సాపూర్ టికెట్‌ను ఈ మధ్యే నుంచి బీజేపీలో చేరిన మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్‌కు కేటాయించింది. టికెట్ ఆశించిన గోపి ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. అనుచరులతో కలిసి వచ్చి హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ధర్నాకు దిగారు. భూకబ్జాదారులకు టికెట్ ఇస్తారా అని నినాదాలు చేశారు. క్యారెక్టర్ లేని వ్యక్తికి టికెట్ కేటాయించారని గోపి ఆరోపించారు. 27 ఏళ్లుగా తాను పార్టీ కోసం కష్టపడుతున్నానని తెలిపారు.

**- జనసేనకు కేటాయించ వద్దు**

మరోవైపు పొత్తు పేరు చెప్పి కూకట్‌పల్లి స్థానాన్ని జనసేనకు కేటాయించవద్దని డిమాండ్ చేస్తు ఆ నియోజక వర్గానికి చెందిన బీజేపీ నేతలు బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిరసనకు దిగారు. కూకట్‌పల్లి గడ్డ- బీజేపీ అడ్డా అంటు ప్లకార్డులతో నినాదాలు చేస్తు కార్యాలయంలో నిరసనకు దిగారు. కూకట్‌పల్లిలో అధికార బీఅర్ఎస్ కు గట్టి పోటీ ఇవ్వగల సత్తా బీజేపికి మాత్రమే ఉందని ఆ నియోజకవర్గం నేతలు తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ రెండో స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ అభ్యర్థిని బరిలోకి దింపితే తాము కచ్చితంగా గెలిపిస్తామని పేర్కొన్నారు. అయితే, తెలంగాణలో పోటీకి ఆసక్తి చూపుతున్న జనసేన జీహెచ్ఎంసీ పరిధిలో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి స్థానాలు కోరుతోంది. దీనిపై బీజేపి నుండి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు.

**- కాంగ్రెస్‌లో చల్లారని మంటలు**

ఇదిలాఉంటే కాంగ్రెస్ లో సైతం ఆందోళనలు కొనసాగుతున్నాయి. టికెట్ కేటాయింపు వ్యవహారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్‌లో మంటలు రేపుతోంది. దేవరకద్ర టికెట్ ఆశించిన ప్రదీప్ గౌడ్ భంగపడగా కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని గవినోళ్ల మధుసూదన్ రెడ్డికి కేటాయించింది.

దీనిని ప్రదీప్ గౌడ్ అనుచరులు జీర్ణించుకోలేక డీసీసీ కార్యాలయానికి వచ్చి విధ్వంసం సృష్టించి కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేసి ఫ్లెక్సీలు చించివేశారు. అటు మక్తల్ నియోయజకవర్గంలోను కాంగ్రెస్‌లో అసమ్మతి చోటుచేసుకుంది. మక్తల్ టికెట్‌ను డీసీసీ మాజీ అధ్యక్షుడు వీరారెడ్డి కుమారుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆశించారు. కాంగ్రెస్ నాయకత్వం మాత్రం ఆ స్థానాన్ని వాకిటి శ్రీహరికి కేటాయించింది. దీంతో అసంతృప్తికి గురైన ప్రశాంత్ కుమార్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు తన అనుచరులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

మొత్తానికి ఈ పార్టీ, ఆ పార్టీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల్లో టికెట్ టెన్షన్ కనిపిస్తోంది. టికెట్‌పై గంపెడు ఆశాలు పెట్టుకున్న నేతలు తమ ఆశలు అడియాసలు కావడంతో పార్టీ నాయకత్వాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తు హంగామా సృష్టిస్తున్నారు.

# అక్రమ నిర్మాణాల జోరు

# బస్టాపులు మాయం

## రోడ్లపైనే వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులు



కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ హెచ్ బీ కాలని డివిజన్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. దీంతో ఈ డివిజన్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయం కావటంతో అధికారులు ఎన్నికల విధుల నిర్వహనలో నిమగ్నం కావడంతో ఇదే అదనుగా బావించిన అక్రమార్కులు అడ్డగోలుగా నిర్మాణాలు సాగిస్తున్నారు. ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలు తోడు కావటంతో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు ముసుగులో కొందరు అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరొపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన ప్రజా ప్రతినిధులే అండగా నిలువడంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. సామాన్యు డు చేపట్టే నిర్మాణాలను అడ్డుకుని హాడవిడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించకపోవటంలో అంతర్యమేమిటోనని లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారా.? అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు సిబ్బంది కలిసి దొరికినంత దోచుకోవడం సర్వసాధారణంగా మారిందని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికుల విమర్శిస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్ పంకజ, ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### హెచ్బీకాలనీలో ప్రధాన రహాదారి పక్కనే ఉన్న బస్టాప్ మాయం



రహాదారుల పక్కనే వెలుస్తున్న ఫుట్ పాత్ వ్యాపారాలు, రోడ్లపైనే వాహానాల పార్కింగ్ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు మున్సిపల్ పార్కుల వద్ద ఆక్రమణలకు గురవుతున్న ఫుట్ పాత్ లు టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలు మెండుగా ఉన్నాయనే ఆరొపణలున్నాయి. అధికారులు మాత్రం డ్యూటీ చేయకుండా మౌనంగా ఉంటూ ఏసీ గదిలో కూర్చుని ఏసీ కారులతో తిరుగుతూ ప్రభుత్వ జీతాలు తీసుకొని హాయిగా ఉంటున్నారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.





# ప్రభుత్వ-ప్రజా వారధులు జర్నలిస్టులంటే

## హైదరాబాద్ సీపీ పీఆర్ఓ విక్రమ్ కు చులకనెందుకో

- పాత్రికేయులకు సమాచారమివ్వడంలో పూర్తిగా ఫెయిలైన పీఆర్ఓ - రిపోర్టర్ల ఫోన్లను బ్లాక్ లిస్టులో పెడుతున్న పీఆర్ఓ విక్రమ్
- క్రైమ్ వాట్సాప్ గ్రూపుల్లో రిపోర్టర్లను యాడ్ చేసేందుకు ససేమిరా - అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు విలువలేదంటున్న విక్రమ్
- పోలీస్ కానిస్టేబుల్ ను తెచ్చి జర్నలిజం కుర్చిలో కూర్చోబెట్టారు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సీపీ పీఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న విక్రమ్ జర్నలిస్టుల పట్ల అహంభావం ప్రదర్శిస్తున్నారు. ఈ మేరకు రిపోర్టర్లతో చులకనగా మాట్లాడుతున్నారని సిటీ జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి సంబంధించిన సమాచారం కోసం ఫోన్లు చేస్తే ఆయా నంబర్లను లిఫ్ట్ చేయట్లేదని, ఒకవేళ రెండు, మూడు సార్లు ఫోన్ చేస్తే వెంటనే ఆయా జర్నలిస్టుల ఫోన్ నంబర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీస్ కానిస్టేబుల్ హెూదాలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న విక్రమ్, మీడియా ప్రతినిధులను తీవ్రంగా అవమానిస్తున్నారని రిపోర్టర్లు మండిపడుతున్నారు.

### అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులుగా గుర్తిస్తున్న విక్రమ్..

పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ప్రెస్ గ్రూపులో క్రైమ్ వార్తలను చూసే రిపోర్టర్లను అందులో చేర్చకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. విక్రమ్ కు ఇష్టం వచ్చినట్లుగా రిపోర్టర్లతో అమర్యాదకరంగా మాట్లాడటంపై జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### అక్రిడేషన్ కార్డు ఉందా..

జర్నలిస్టులు ఎవరు మాట్లాడినా వాళ్లను అక్రిడేషన్ కార్డు ఉందా, లేకుంటే మిమ్ములను యాడ్ చేయనని అనడం విక్రమ్ అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్లు జర్నలిస్టులు అంటున్నారు.

### జర్నలిజంపై అవగాహన లేని సీపీ పీఆర్ఓ..

మీడియాపైనా, జర్నలిజం వృత్తిపైనా సీపీ పీఆర్ఓ విక్రమ్ కు కనీస అవగాహన లేదన్నారు. ఆన్లైన్ పేపర్లు అంటూ అక్రిడేషన్ కార్డులు అంటూ రిపోర్టర్లని గ్రూపుల్లో యాడ్ చేయకుండా పోలీస్ అధికారుల సమాచారం పూర్తి స్థాయిలో బయటికి రాకుండా వాళ్ల నెంబర్లు ఎత్తకుండా బ్లాక్ లిస్టులో పెట్టి రిపోర్టర్లను అవమానిస్తున్న పీఆర్ఓ పోకడ వల్ల మీడియాకు సమాచారం ఎలా వస్తుందని ప్రశ్నించారు. విక్రమ్ లాంటి వ్యక్తులను పీఆర్ఓ బాధ్యతల నుంచి వెంటనే తప్పించాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

### పీఆర్ఓ చేతివాటం.?

గతంలోనూ ఈ పీఆర్ఓపై అనేక ఆరోపణలున్నాయి. ఎప్పుడైనా నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ కమీషనర్లు మీడియా ప్రతినిధులకు ఇచ్చే కానుకలు చాలా మందికి అందలేదని జర్నలిస్టులు గుర్తు చేస్తున్నారు. అయితే దీని వెనుక పీఆర్ఓ చేతివాటం ఉందని అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అసలు విలేకర్లతో నడుచుకునే పద్ధతి తెలియని, పాత్రికేయంపై అవగాహన లేని పోలీస్ పీఆర్ఓను విధుల నుంచి తొలగించి జర్నలిస్ట్ పీఆర్ఓ కే బాధ్యతలు అప్పగించాలని పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యను సిటీ రిపోర్టర్లు కోరుతున్నారు.

## ప్రభుత్వాలను పడగొట్టే

# ఉల్లి ఘాటు!




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిత్యావసరాల ధరలు పెరుగుదలకు ప్రభుత్వాలను నిందించటం సహజం. సాధారణ పరిస్థితులలో ధరల పెరుగుదల ప్రభావం ప్రభుత్వాలపై అంతగా ఉండదు. కానీ ఎన్నికల వేళ ధరలు పెరిగితే మాత్రం ఇబ్బందిగా పరిణమిస్తుంది. నవంబర్‌లో ఐదు రాష్ట్రాల శాసనసభలకు, వచ్చే సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉల్లి ఘాటు తప్పేలా లేదు. కొద్ది నెలల క్రితం ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకి ఆ తర్వాత దిగి వచ్చాయి. ప్రజలు ఊపిరి పీల్చుకునే లోపే టమాటా ధరలు కొండెక్కాయి. ఎట్టకేలకు అవి సాధారణ స్థాయికి చేరడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఇంతలోనే ఉల్లి ధరలు మళ్లీ ఆకాశం వంక చూస్తున్నాయి. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉల్లి ధరల సెగకు గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదు. 2010లో ఉల్లి ధరలు బాగా పెరిగాయి. దీంతో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఎగుమతులను నిలిపేసి దిగుమతి సుంకాలను తగ్గించింది. అయినప్పటికీ చిల్లర వ్యాపారులు ఉల్లి ధరలను పెంచి విక్రయించారు. మూడు సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు ఈ విషయాన్ని మరచిపోలేదు. 2013 ఆగస్టులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. దేశంలో స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తొలి కాంగ్రెసేతర జనతా పార్టీ ప్రభుత్వం కూడా ఉల్లి ధరల ధాటికి 1980 సార్వత్రిక ఎన్నికల్లో పతనమైంది. అందుకే ఇప్పుడు ఉల్లి ఘాటు పెరగటంతో కమలదళాన్ని కలవరపడుతోంది. దేశంలో సగటు ఉల్లి చిల్లర ధరలు ఏకంగా 57 శాతం పెరగడంతో రిటైల్ మార్కెట్లలో కిలో ఉల్లిని పాతిక రూపాయలకు విక్రయించాలని కేంద్రం గత శుక్రవారం నిర్ణయించింది. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం దేశంలో సగటున కిలో ఉల్లి ధర రూ.47కి చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఉల్లి ధర రూ.30 పలికింది. దేశ రాజధానిలో గత వారం ఉల్లిని రూ.40కి విక్రయించారు. అయితే ఈ పరిస్థితిని ప్రభుత్వం ముందే ఊహించి ఆగస్ట్ నుంచి ఉల్లిని కొనుగోలు చేసి నిల్వ చేసింది. ధరలు మరింత పెరగకుండా ఇప్పుడు రిటైల్ మార్కెట్లలో వినియోగదారులకు తక్కువ ధరకే వాటిని అందుబాటులో ఉంచినట్టు ప్రభుత్వం తెలిపింది. ఆగస్ట్ మధ్య నుంచి 1.7 లక్షల టన్నుల ఉల్లిని 22 రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాలలో నిల్వ చేసి ఉంచారు. ఆ నిల్వలను రిటైల్ మార్కెట్లలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి సహకార సంస్థలు, వాహనాల ద్వారా కిలో రూ.25కి సబ్సిడీ రేటుపై వినియోగదారులకు అందజేస్తున్నారు. రాజధాని ఢిల్లీలో కూడా సబ్సిడీ రేటుపై ఉల్లిని విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు ఆలస్యమైంది. దీంతో పంట ఆలస్యంగా చేతికి వచ్చింది. ఖరీఫ్ పంట ఇప్పటికే మార్కెట్‌కు చేరాల్సి ఉండగా ఇంకా రాలేదు. మరోవైపు నిల్వ చేసిన రబీ ఉల్లి నిల్వలు ఖాళీ అవుతున్నాయి. దీంతో సరఫరా పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఫలితంగా అటు హోల్‌సేల్ మార్కెట్‌లోనూ, ఇటు రిటైల్ మార్కెట్‌లోనూ ఉల్లి ధరలు పెరిగాయి. ఈ సంవత్సరం ఉల్లిని రెట్టింపు పరిమాణంలో నిల్వ చేశామని, దీనివల్ల దేశీయంగా ఉల్లి లభ్యత పెరిగి రాబోయే రోజుల్లో ధరలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐదు లక్షల టన్నుల ఉల్లిని నిల్వ చేసింది. రాబోయే రోజుల్లో మరో రెండు లక్షల టన్నులు సేకరించాలని భావిస్తోంది.

## మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

### - పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

**జాల్నా (ప్రశ్న న్యూస్):** మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొంత కాలంగా మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమం ఇప్పుడు మహారాష్ట్రలో శరవేగంగా వ్యాపిస్తోంది. ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న మనోజ్ జరంగే గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అలానే ఉద్యమంలో పాల్గొన్న యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే చాలంది యువత ప్రాణాలను కోల్పోయారు. కాగా సోమవారం నిరాహార దీక్ష చేస్తున్న మనోజ్ జరంగే ఆరోగ్యం క్షీణించింది. దీనితో ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి లోనైనా ఉద్యమకారులు ముఖ్యమంత్రి షిండేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జరంజే పరిస్థితిని చూసి ఉద్వేగానికి లోనైనా ఆందోళనకారులు ఆయన పరిస్థితిని సీఎం పట్టించుకోలేదని ఆరోపించారు. దీనితో ఉద్యమకారులు ఎమ్మెల్యేల నివాసాలకు, కార్యాలయాలకు , దుకాణాలకు నిప్పు పెడుతున్నారు. దీనితో మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధికారులు సెక్షన్ 144 విధించింది. అలానే ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. కాగా ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని దాదాపు 32 ఏళ్ల క్రితం మరాఠా రిజర్వేషన్‌పై తొలిసారి ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మత్తడి లేబర్ యూనియన్ నాయకుడు నాయకత్వం వహించారు. అయితే మనోజ్ జరంగే నేతృత్వంలో ఈ ఉద్యమం మళ్ళీ మొదలయింది. ఈయన జాల్నాలో నిరాహార దీక్షకు కూర్చున్నారు. కాగా బీడ్ జిల్లాలో నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు దీనితో బీడ్ ఉద్యమానికి కేంద్రంగా మారింది.

## తట్టుకోలేనంత బాధతో క్షణమొక యుగంలా గడిచింది: నారా భువనేశ్వరి



**అమరావతి (ప్రశ్న న్యూస్):** చంద్రబాబు రాజమండ్రి జైలు నుంచి విడుదలయ్యారన్న సమాచారంతో నారా భువనేశ్వరి భావోద్వేగాలకు లోనయ్యారు. ఈ 53 రోజుల పాటు ఎంతో వేదనకు గురయ్యానని తెలిపారు. తట్టుకోలేనంత బాధతో క్షణమొక యుగంలా గడిచిందని వెల్లడించారు. ఈ కష్టకాలంలో తెలుగుజాతి ఇచ్చిన మద్దతు ఊరట కలిగించిందని చెప్పారు.

మహిళలు కూడా రోడ్లపైకి వచ్చి మద్దతు ఇచ్చారని వివరించారు. రాజమండ్రి ప్రజల ఆదరణ, ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేనని భువనేశ్వరి తెలిపారు. దేవుడి దయతో రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588